www.prajanaava.in
Telugu Daily

# ప్రజానావ

ప్రతి అక్షరం జనం కోసం..

పేజీలు : 08 | వెల : 5.00

Published from: Karimnagar, Circulated to: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahabubnagar, Nizamabad


హైదరాబాద్ | సంపుటి :1 | సంచిక : 340 | ఆదివారం | 19 మే 2024



**ఆత్మవిశ్వాసంతో సన్‌రైజర్స్**

నేడు ఉప్పల్‌లో పంజాబ్‌తో చివరి పోరు

8 లో..



## మేడిగడ్డ పనులు ప్రారంభం

**గేట్లు, ఇసుక తొలగింపు షురూ**

ఖైరతాబాద్, ప్రజానావ: వర్షాకాలంలో మేడిగడ్డ బరాజ్ వద్ద చేపట్టాల్సిన రక్షణచర్యలపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్‌ఏ) నిపుణుల కమిటీ చేసిన మధ్యంతర సిఫారసుల కు సంబంధించిన పనులను ఎల్‌అండ్‌టీ సంస్థ ప్రారంభించింది. బరాజ్‌లోని బ్లాక్–7లో 8 గేట్లను ఎత్తివేసేందుకు చర్యలు చేపట్టింది. వరద ప్రవాహాలకు అడ్డంకులు లేకుండా చూడాలని, అందుకు గేట్లను పూర్తిగా తెరచి ఉంచాలని, ఆటంకంగా మారిన ఇసుక మేటలు, రాళ్లను తొలగించాలని ఎన్‌డీఎస్‌ఏ కమిటీ సూచించిన విషయం తెలిసిందే. అందుకు సంబంధించిన పనులను చేట్టాలని బరాజ్ నిర్మాణ ఏజెన్సీకి ఇరిగేషన్‌శాఖ ఇటీవలనే ఆదేశాలను జారీ చేసింది. ఈ నేపథ్యంలో సదరు ఏజెన్సీ మొత్తం 8 గేట్లలో ఇప్పటికే ఒక గేటును ఎత్తిపెట్టింది. మరో 2 మినహా మిగతా గేట్లను సైతం సాంకేతిక ఇబ్బందులు లేకుండానే ఎత్తే అవకాశముందని ఎల్‌అండ్‌టీ అధికారులు వెల్లడిస్తున్నారు. పగుళ్లు ఏర్పడిన 20వ పిల్లర్, దానిపక్కన ఉన్న పిల్లర్ గేట్లను ఎత్తడంలోనే జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉందని అభిప్రాయపడుతున్నది. బరాజ్‌కు దిగువన, ఎగువన పేరుకుపోయిన ఇసుక మేటలను తొలగిస్తున్నది. రాఫ్ట్ కింద ఉన్న రంధ్రాలను ఇసుక, సిమెంట్‌తో

మిగతా 2 లో

కాంగ్రెస్ ప్రభుత్వానికి తీవ్ర నిరాశ ఎదురయ్యింది. ఎన్నికల కమిషన్ నుంచి అనుమతి రాకపోవడంతో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం వాయిదా పడింది. శనివారం మధ్యాహ్నం కేబినెట్ సమావేశం నిర్వహించేందుకు సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. కానీ ఒక వైపు లోక్‌సభ ఎన్నికల కోడ్, మరో వైపు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో కేబినెట్ సమావేశానికి అనుమతించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఈసీని కోరింది. కానీ శనివారం రాత్రి వరకు ఈసీ నుంచి అనుమతి రాలేదు.



# కేబినెట్ వాయిదా

## స్పందించని ఎలక్షన్ కమిషన్

**రాత్రి వరకు వేచిచూసిన మంత్రులు**

**సీఎంతో పాటు నిరాశగా ఇంటిముఖం**

**అవసరమైతే సీఈసీ అనుమతి కోరతాం : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

హైదరాబాద్ బ్యూరో, ప్రజానావ : ఈసీ నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో ఇవాళ సాయంత్రం జరగాల్సిన కేబినెట్ భేటీ నిలిచిపోయింది. ఈసీ నుంచి ఏ క్షణమైన అనుమతి వస్తుందని మంత్రులు అందరూ శనివారం మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు సచివాలయంలోనే వేచి ఉన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో పాటు అన్ని విభాగాల అధికారులు కేబినెట్ భేటీకి హాజరయ్యేందుకు ఆఫీసులకు చేరుకున్నారు. కానీ రాత్రి 7 గంటల వరకు ఈసీ నుంచి స్పందన లేకపోవటంతో కేబినెట్ భేటీ జరగలేదు. సీఎంతో పాటు మంత్రులు వెనుదిరిగి వెళ్లారు.

మిగతా 2 లో

# హైదరాబాద్‌లో భారీ వర్షం

**గంటకు 40 కి.మీ. వేగంతో ఈదురుగాలులు**

**వనస్థలిపురం వద్ద భారీగా వరద నీరు**

**చెరువులను తలపించిన రహదారులు**

**ఎల్బీనగర్‌లో రాకపోకలకు అంతరాయం**



ఖైరతాబాద్, ప్రజానావ: హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో శనివారం సాయంత్రం వర్షం కురిసింది. నగరంలోని మియాపూర్, చందానగర్, శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, హైదర్‌నగర్, ఆల్విన్‌కాలనీ, నిజాంపేట్, ప్రగతినగర్, మేడ్చల్, కండ్లకోయ, దుండిగల్, గండిమైసమ్మ, ఎల్బీనగర్, వనస్థలిపురం తదితర ప్రాంతాల్లో వర్షం కురిసింది. హైదరాబాద్‌లో గంటకు 40 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచాయి. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా భారీ వర్షం కురుస్తోంది. మరోవైపు వర్షంతో వనస్థలిపురం చింతలకుంట వద్ద జాతీయరహదారిపై భారీగా వరదనీరు చేరడంతో చెరువును తలపించింది. దీంతో పనామా– ఎల్బీనగర్ మధ్య రాకపోకలకు తీవ్ర అంతరాయమేర్పడింది. ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి.

మిగతా 2 లో



## మరో ప్రీ లాంచ్ మోసం

- భారతీ లేక్‌వ్యూ పేరుతో ప్రాజెక్టు
- తక్కువ ధరకే ఫ్లాట్లు అంటూ రూ.80కోట్లు వసూళ్లు
- 350 మందిని నిండా ముంచిన సంస్థ
- పోలీసుల అదుపులో చైర్మన్, ఎండీ, సీఈఓ

2 లో..

## టీఎస్‌ఎప్‌సెట్ ఫలితాలు విడుదల

- అగ్రికల్చర్, ఫార్మసీలో 88.25శాతం బాలురు
- 90.18శాతం బాలికల ఉత్తీర్ణత
- ఇంజినీరింగ్‌లో 74 38శాతం బాలురు, 75.85శాతం బాలికల ఉత్తీర్ణత
- ర్యాంకులను ఎగురేసుకు పోయిన ఏపీ విద్యార్థులు





## మున్సిపల్ కార్యాలయంలో డీజిల్ కుంభకోణంపై విచారణ

- గతంలో పనిచేసిన సానిటరీ ఇన్‌స్పెక్టర్‌పై విచారణ చేసిన ఆర్డీఎంఏ
- విచారణ నివేదికను సీడీఎంఏకు నివేదించనున్నట్లు తెలిపిన షాహిద్ మసూద్

2 లో..

# సుచిత్రలో భూ వివాదం

**మాజీ మంత్రి మల్లారెడ్డి, ఆయన అల్లుడు ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి అరెస్ట్**

**పేట్ బషీరాబాద్ పీఎస్‌కు తరలింపు**



హైదరాబాద్ బ్యూరో, ప్రజానావ: సుచిత్ర భూ వివాదంలో మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి ఆయన అల్లుడు మర్రి రాజశేఖర్ రెడ్డిలను పోలీసులు అరెస్ట్ చేశారు. వారిద్దరిని పేట్ బషీరాబాద్ పీఎస్‌కు తరలించారు. దీంతో పోలీస్ స్టేషన్‌కు బీఆర్ఎస్ శ్రేణులు భారీగా చేరుకున్నాయి. వీరిద్దరి అరెస్ట్‌తో పోలీస్ స్టేషన్ పరిసరాల్లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష్యతోనే మల్లారెడ్డి, ఆయన అల్లుడు మర్రి రాజశేఖర్‌రెడ్డిని అరెస్ట్ చేసిందని బీఆర్ఎస్ శ్రేణులు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నాయి. ఈ ఇద్దరు నేతల అరెస్ట్‌ను బీఆర్ఎస్ అగ్ర నాయకత్వం సీరియస్‌గా తీసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. మాజీ మంత్రి మల్లారెడ్డి వర్సెస్ 15 మంది మధ్య భూ వివాదం తారా స్థాయికి చేరింది. కోర్టు వివాదంలో ఉన్న తమ స్థలాన్ని కొందరు ఆక్రమించుకుంటున్నారంటూ మాజీ మంత్రి మల్లారెడ్డి, ఆయన అల్లుడు రాజశేఖర్ రెడ్డి కలిసి స్థలంలో వేసిన బారికేడ్లను తొలగించారు. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేశారు.

మిగతా 2 లో



## ప్లేఆఫ్స్‌కు ఆర్సీబీ

- తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో అద్భుత విజయం
- ఓటమితో టోర్నీ నుంచి నిష్క్రమించిన చెన్నై

8 లో..

# కేబినెట్ వాయిదా

(మొదటి పేజీ తరువాయి)
రైతు రుణమాఫీ, ధాన్యం కొనుగోళ్లు, ఖరీఫ్ పంటల ప్రణాళిక, రైతులకు సంబంధించిన పలు కీలకమైన విషయాలపై ఈ భేటీలో చర్చించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఎజెండా సిద్ధం చేసుకుంది. కానీ ఈసీ నుంచి స్పందన లేకపోవటంతో రైతుల సంక్షేమం, అత్యవసర మైన అంశాలపై చర్చించలేకపోయామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈసీ నుంచి అనుమతి ఎప్పుడు వస్తే.. అప్పుడే కేబినేట్ భేటీ జరపాలని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నా రు. సోమవారం లోపు ఈసీ నుంచి అనుమతి రాకపోతే, అవసరమైతే మంత్రులతో కలిసి ఢిల్లీకి వెళ్లి కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిసి అనుమతి కోరుతామని చెప్పారు.



# మేడిగడ్డ పనులు ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)
గ్రౌటింగ్ చేసేందుకు, షీట్ పైల్స్‌ను వేసేందుకు సైతం సంసిద్ధమైంది.

### పనుల పర్యవేక్షణకు ప్రత్యేక కమిటీ

మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల రక్షణకు చేపట్టాల్సిన సత్వర పనులపై ఇరిగేషన్‌శాఖ ప్రత్యేక నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు తాజాగా ఈఎన్సీ జనరల్, ఈఎన్సీ (ఓఅండ్‌ఎం), సీఈ (సీడీవో), రామగుండం సీఈతో కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. అలాగే కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణకు జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో ఏర్పాటయిన జ్యుడీషియరీ కమిషన్‌కు ఇప్పటివరకు 3 ఫిర్యాదులు మాత్రమే అందాయి. ప్రాజెక్టుపై సలహాలు, సూచనలు, ఫిర్యాదులను స్వీకరించేందుకు కమిషన్ ప్రత్యేకంగా బాక్సులను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ నెల 31 వరకు ఈ ప్రక్రియ కొనసాగనుంది. ఫిర్యాదులు చేసేవారెవరైనా సరే సాక్ష్యాలతో అఫిడవిట్‌ను దాఖలు చేయాల్సి ఉంటుందని కమిషన్ స్పష్టం చేసింది. దీంతో ఫిర్యాదులు ఎక్కువగా రాలేదని తెలిసింది. కాగా కమిషన్ చైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ జూన్ 6న రాష్ట్రానికి రానున్నారని సమాచారం.

### గడువులోగా పూర్తిచేయాలి - రాహుల్ బొజ్జా

ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ పనులను గడువులోగా పూర్తిచేయాలని సంబంధిత అధికారులు, ఏజెన్సీ ప్రతినిధులకు రాష్ట్ర సాగునీటి పారుదలశాఖ కార్యదర్శి రాహుల్‌బొజ్జా ఆదేశాలు జారీ చేశారు. పనుల నిర్వహణలో ఎదురయ్యే సాంకేతిక సవాళ్లపై ఇప్పటికే ప్రత్యేకంగా కమిటీని వేయగా నివేదికను సైతం సమర్పించింది. ఈ నేపథ్యంలో మరోసారి ఎస్‌ఎల్‌బీసీ పనుల ప్రారంభంపై ఇరిగేషన్ సెక్రటరీ శుక్రవారం నిర్మాణ ఏజెన్సీలు, ఇంజినీర్ అధికారులతో చర్చించారు.

BHARATI
BUILDERS
India Pvt ltd

# మరో ప్రీ లాంచ్ మోసం

- భారతీ లేక్‌వ్యూ పేరుతో ప్రాజెక్టు
- తక్కువ ధరకే ఫ్లాట్లు అంటూ రూ.80కోట్లు వసూళ్లు
- 350 మందిని నిండా ముంచిన సంస్థ
- పోలీసుల అదుపులో చైర్మన్, ఎండీ, సీఈఓ

**హైదరాబాద్ బ్యూరో, ప్రజానావ:** హైదరాబాద్‌లో మరో ప్రీ-లాంచ్ ఆఫర్ మోసం వెలుగులోకి వచ్చింది. భారతీ లేక్‌వ్యూ పేరుతో భారీ మోసానికి పాల్పడ్డారు. ఈ వ్యవహారంలో భారతీ బిల్డర్స్ చైర్మన్ దూపాటి నాగరాజు, ఎండీ శివరామకృష్ణ, సీఈఓ నరసింహరావుల ను అరెస్టులు అరెస్టు చేశారు. కొంపల్లిలో భారతీ లేక్‌వ్యూ ప్రీ-లాంచ్ పేరుతో భారీగా వసూ ళ్లు చేసినట్లు గుర్తించారు. అతి తక్కువ ధరకు ఫ్లాట్స్ అంటూ 350 మంది నుంచి రూ.80 కోట్ల వరకు వసూళ్లు చేసినట్లు గుర్తిం చారు. డబ్బులు వసూలు చేసినా నిర్మాణం చేపట్టలేదు. దీంతో బాధితులు పోలీసులు ఆశ్రయించగా.. కేసు నమోదు చేసి ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కొంపల్లిలోని భారతి లేక్ వ్యూ పేరుతో ఓ ప్రాజెక్టును చేపట్టారు. ప్రీ-లాంచ్ ఆఫర్ అంటూ అమా యకుల నుంచి డబ్బులు వసూలు చేశారు. 6.23 ఎకరాల్లో తమ సంస్థ నిర్మాణం చేపడు తుందని చెప్పారు. చదరపు అడుగు రూ. 3,200కే అంటూ ఆకర్షణీయమైన ధరతో ఫ్లాట్‌లను ప్రచారం చేశారు. రంగురంగుల బ్రోచర్‌లను పంపిణీ చేశారు. కొంపల్లిలోని వెంచర్ సైట్‌తో పాటు మాదాపూర్‌లోని ఆఫీసుల్లో కస్టమర్లతో సమావేశాలు నిర్వహించి వారిని నమ్మించారు.

### రూ.100 కోట్లకు మరో పార్టీకి విక్రయం

దాదాపు 350 మంది కస్టమర్ల నుంచి రూ. 80 కోట్లకు పైగా వసూలు చేశారు. ఆ తర్వాత ఆ 6.23 ఎకరాల భూమిని రూ.100 కోట్లకు మరో పార్టీకి విక్రయించారు. విషయం తెలుసుకున్న బాధితులు తాము మోసపోయామని భావించి పోలీసులను ఆశ్రయించారు. బాధితుల ఫిర్యాదు మేరకు తెలంగాణ ప్రొటెక్షన్ ఆఫ్ డిపాజిటర్స్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్-1999లోని చీటింగ్, సెక్షన్ 5 కింద కేసులు నమోదు చేసి నిందితులను అరెస్టు చేశారు.

## ఐదో దశ పోలింగ్‌కు ముగిసిన ప్రచారం

**న్యూఢిల్లీ :** లోక్ సభ ఎన్నికల్లో భాగంగా 5వ విడత ఎన్నికలకు ఈ సాయంత్రం ప్రచారం ముగిసింది. దేశంలో ప్రస్తుతం జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో ఐదో దశ పోలింగ్ మే 20న జరగనుంది. ఈ దశలో 6 రాష్ట్రాలు, 2 కేంద్రపాలిత ప్రాంతాల్లోని 49 స్థానాల్లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకో నున్నారు. మే 20న జరగనున్న ఐదో దశలో బీహార్‌లో 5, జార?ండ్‌లో 3, మహారాష్ట్రలో 13, ఒడిశాలో 5, ఉత్తరప్రదేశ్‌లో 14, పశ్చిమ బెంగాల్‌లో 7, జమ్మూ %డ% కాశ్మీర్, లడఖ్ లో ఒక్కో స్థానానికి పోలింగ్ జరగనుంది. ఉత్తరప్రదేశ్‌లోని అమేథీ, రాయ్‌బరేలీ, ల,క్నో కైసర్‌గంజ్‌బీ బీహార్‌లోని హాజీపూర్, సరన్‌బీ మహారాష్ట్రలోని ముంబై నార్త్, ముంబై నార్త్-వెస్ట్, ముంబై నార్త్-ఈస్ట్, ముంబై నార్త్-సెంట్రల్, ముంబై సౌత్, ముంబై సౌత్- సెంట్రల్, కళ్యాణ్ నియోజకవర్గాలకు ఈ దశలో పోలింగ్ జరగనుంది. కాంగ్రెస్ అగ్రనే త రాహుల్ గాంధీ రాయ్ బరేలి బరిలో నిలవ గా, అమేథీ బరిలో కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ బీజేపీ నుంచి రెండో సారి గెలవడానికి ప్రయత్నిస్తున్నారు. ఇక కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ లక్నో బరిలో నిలిచారు. చిరాగ్ పాశ్వాన్ బీహార్‌లోని హాజీపూర్ బరిలో ఉన్నారు. కేంద్ర మంత్రి పియూష్ గోయల్ ముంబై నార్త్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారు. జమ్మూ కాశ్మీర్ లోని బారాముల్లా స్థానంలో నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు ఒమర్ అబ్దుల్లా పోటీ చేస్తున్నారు.



# హైదరాబాద్‌లో భారీ వర్షం

(మొదటి పేజీ తరువాయి)
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తోన్న సంగతి తెలిసిందే. మే 23వ తేదీ వరకు కూడా తెలంగాణ, ఏపీలో మోస్తరు నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నెల 22న నైరుతీ బంగాళాఖాతంపై అల్పపీడనం ఏర్పడే సూచనలు ఉన్నాయి. అల్పపీడనం బలపడి మే 24 నాటికి వాయుగుండంగా మారే అవకాశం ఉంది. కోస్తాంధ్ర, రాయలసీమ మీదుగా శ్రీలంక వరకు ఉపరితల ద్రోణి ఆవరించింది. సముద్రమట్టానికి 3.1 కి.మీ. ఎత్తున ఉపరితల ద్రోణి కొనసాగుతోంది. తమిళనాడులోని ఉత్తర ప్రాంతాల వరకు ఉపరితల ఆవర్తనం విస్తరించింది. ఈ నెల 23వ తేదీ వరకు ఏపీ, తెలంగాణలో మోస్తరు నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. దక్షిణ అండమాన్ సముద్రంలో నైరుతీ రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయి. రేపటికి బంగాళాఖాతంలో ఆగ్నేయ ప్రాంతాలపై నైరుతీ రుతుపవనాలు విస్తరించనున్నట్లు వాతావరణ శాఖ పేర్కొంది.





# సుచిత్రలో భూ వివాదం

(మొదటి పేజీ తరువాయి)
పోలీసులతో కూడా మల్లారెడ్డి, రాజశేఖర్ రెడ్డిలు వాగ్వాదానికి దిగారు. సుచిత్ర పరిధిలోని సర్వే నెంబర్ 82లో ఉన్న రెండున్నర ఎకరాల భూమి తనదేనంటూ మల్లారెడ్డి వాదిస్తున్నారు. అందులో 1.11 ఎకరాల భూమి తమదంటూ మరో 15 మంది వ్యక్తులు వాదనకు దిగారు. ఒక్కొక్కరం 400 గజాల చొప్పున గతంలో భూమి కొనుగోలు చేశామని సదరు 15 మంది వ్యక్తులు చెబుతున్నారు. కోర్టు సైతం తమకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని వారు అంటున్నారు. కోర్టు ఆర్డర్ ఉన్నందున ఘటనా స్థలంలో ఎలాంటి గొడవలు చేయొద్దని ఇరువర్గాలకూ పోలీసులు సర్ది చెబుతున్నారు. మాజీ మంత్రి మల్లారెడ్డి అనుచరులు తమను భయపెడుతున్నారని సదరు 15 మంది వ్యక్తులు చెబుతున్నారు. పోలీసులు ఇంకా ఘటనా స్థలంలోనే ఉండి ఎలాంటి గొడవలు జరగకుండా చూస్తున్నారు.

### వరసగా భూ వివాదాలు

అధికారం కోల్పోయినప్పటి నుంచి మల్లారెడ్డికి చెందిన భూమి వివాదాలు వస్తున్నాయి. కేశవరంలో 47 ఎకరాల భూమిపై కేసు ఉంది. సుచిత్ర పరిధిలో ఉన్న భూమి వ్యవహారం కోర్టు పరిధిలో ఉంది. అయినప్పటికీ గొడవ చేయడంతో తెలంగాణ ప్రభుత్వ పెద్దలు మల్లారెడ్డిని టార్గెట్ చేసినట్టు అనిపిస్తోందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. గతంలో సీఎం రేవంత్ రెడ్డి, మల్లారెడ్డి ఇద్దరు టీడీపీలో ఉన్నారు. మల్లారెడ్డి టీడీపీ నుంచి బీఆర్ఎస్ పార్టీలోకి రాగా.. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరి పీసీసీ చీఫ్, ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. పార్టీ మారిన తర్వాత ఇద్దరి మధ్య సంబంధాలు సరిగా లేవు. అందుకోసమే ఇలా ప్రభుత్వానికి వరసగా టార్గెట్ అవుతున్నారని చెబుతున్నారు.

# కిర్గిస్థాన్‌లో చేజారిపోతోన్న పరిస్థితి

- భారతీయ విద్యార్థులే లక్ష్యంగా అల్లరి మూకల దాడులు
- అల్లర్లలో చిక్కుకున్న తెలుగు విద్యార్థులు!
- కాపాడాలని కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలను వేడుకోలు

**బిష్కెక్, మే 18 :** కిర్గిస్థాన్‌లో పరిస్థితి చేజారిపోతోంది. విదేశీ విద్యార్థులు ముఖ్యంగా భారతీయ విద్యార్థులే లక్ష్యంగా అల్లరి మూకలు దాడులకు పాల్పడుతున్నాయి. కిర్గిస్థాన్‌లో మెడిసిన్ చదవడానికి వెళ్లిన తెలుగు విద్యార్థులు కూడా ప్రాణభయంతో వణికిపోతున్నారు. తమను కాపాడాలని కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతున్నారు. కిర్గిస్థాన్ రాజధాని బిష్కెక్‌లో గత రెండు రోజులుగా స్థానికులు, విదేశీ విద్యార్థులకు మధ్య ఘర్షణలు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా భారత్, పాకిస్తాన్, బంగ్లాదేశ్ నుంచి వచ్చిన విద్యార్థులపై దాడులకు చేస్తున్నారు. ఈ హింసాత్మక సంఘటనల్లో ఇప్పటికే ముగ్గురు పాకిస్తానీ విద్యార్థులు మరణించినట్లు నివేదికలు ఉన్నాయి. భారత్, పాకిస్తాన్ దేశాలు తమ పౌరులను ఇళ్లకే పరిమితం కావాలని సలహాలు జారీ చేసింది. స్థానిక నివేదికల ప్రకారం.. పాకిస్తానీ, ఈజిప్టు విద్యార్థులతో స్థానికులకు హాస్టల్‌లో గొడవ జరిగిందని ఇదే హింసకు కారణమైందని తెలుస్తోంది. కాగా, ఈ గొడవలకు సంబంధించి ముగ్గురు విదేశీయులను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. అయితే, ప్రస్తుతం పరిస్థితి ప్రశాంతంగా ఉంది, విద్యార్థులు ప్రస్తుతానికి ఇంట్లోనే ఉండాలని సూచించారు' అని భారత కాన్సులేట్ ట్వీట్ చేసింది. కాగా, శుక్రవారం రాత్రి నుంచి ఘర్షణలకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తున్నాయి. వైరల్ వీడియోలో, ముగ్గురు విద్యార్థులు బాధాకరమైన పరిస్థితిని వివరిస్తున్నారు. స్థానికులు, ఈజిప్టు విద్యార్థుల మధ్య గొడవ తర్వాత గుంపులుగా అంతర్జాతీయ విద్యార్థులపై దాడి చేయడం ప్రారంభించాయని విద్యార్థి ఒకరు చెప్పారు. ఆరుగురు విద్యార్థులు తమ జాతీయతను పేర్కొనకపోయినప్పటికీ దాడికి తెగబడ్డారని తెలిపారు. అంతర్జాతీయ విద్యార్థులకు పోలీసులు సహాయం చేయడం లేదని పేర్కొంటున్నారు. మరోవైపు పరిస్థితి నిలకడగా ఉందని, ఎలాంటి ఘర్షణలు తలెత్తకుండా పోలీసులు ఆందోళనకారులతో చర్చలు జరిపారని కిర్గిజ్‌స్థాన్ ప్రభుత్వం తెలిపింది. ఇదిలావుంటే, తణుకు ఉండ్రాజవరంకు చెందిన సజ్జా శ్రీకాంత్ కిర్గిస్థాన్‌లో లో ఎంబీబీఎస్ థర్డ్ ఇయర్ చదువుతున్నాడు. అక్కడ చిక్కుకున్న వారిలో మంచిర్యాలకు చెందిన నిఖిత, కాకినాడకు చెందిన దయ, రాజమండ్రికి చెందిన పలువురు వైద్య విద్యార్థులు ఉన్నారు.

## ఆఫ్ఘనిస్థాన్‌ను ముంచెత్తిన వర్షాలు

### 50 మంది మృతి, అనేక మంది గల్లంతు

**సెంట్రల్ ఘోర్ ప్రావిన్స్ :** ఆఫ్ఘనిస్థాన్ ను భారీ వర్షాలు ముంచెత్తాయి. సెంట్రల్ ఆఫ్ఘనిస్థాన్ లో భారీ వర్షాలు, వరదల కారణంగా సుమారు 50 మంది మృతి చెందారు. అనేక మంది గల్లంతైనట్లు అధికారులు ప్రకటించారు. శుక్రవారం నుంచి ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు సెంట్రల్ ఘోర్ ప్రావిన్స్ ప్రాంతంలో రోడ్లు తెగిపోయాయని అంతే కాకుండా 200కు పైగా ఇళ్లు నేలమట్టం అయ్యాయని అధికారులు వెల్లడించారు. ఫిరోజ్‌లో 200 ఇళ్లు పూర్తిగా ధ్వసం అయ్యాయి. అంతే కాకుండా 4 వేల ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. గత వారం ఆఫ్ఘన్ లో కురిసిన వర్షాలకు 315 మంది చనిపోయారు. బుధవారం ఘోర్ ప్రావిన్స్‌లోని నదిలో పడిపోయిన వ్యక్తుల మృతదేహాలను వెలికి తీసేందుకు ప్రయత్నిస్తుండగా వైమానిక దళం హెలికాప్టర్ సాంకేతిక లోపంతో కూలిపోగా ఒకరు మృతి చెందారు. 12 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఉత్తర ఆఫ్ఘనిస్థాన్ లో వేలాది ఇళ్లు దెబ్బతినడంతో పాటు అనేక పశువులు కూడా నీటిలో కొట్టుకుపోయాయని అక్కడి అధికారులు తెలిపారు. వరద నీరు పోటెత్తడంతో అనేక ప్రాంతాలు బురదతో నిండిపోయాయి. వరదల వల్ల నష్టపోయిన వారికి సహాయాన్ని అందించాలని ఐక్యరాజ్య సమితి, మానవతా ఏజెన్సీలు, ప్రయివేటు వ్యాపారులను ఆ దేశ ఆర్థిక మంత్రి కోరారు. భారీ వరదలతో నిరాశ్రయులైన వారిని ఆదుకోవాలని అభ్యర్థించారు.

## మున్సిపల్ కార్యాలయంలో డీజిల్ కుంభకోణం పై విచారణ

- గతంలో పనిచేసిన సానిటరీ ఇన్‌స్పెక్టర్‌పై విచారణ చేసిన ఆర్డీఎంఏ
- విచారణ నివేదికను సీడీఎంఏకు నివేదించనున్నట్లు తెలిపిన షాహిద్ మసూద్

**వేములవాడ, ప్రజానావ:** వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో 2022 సంవత్సరంలో రూ.8 లక్షల డీజిల్ కుంభకోణం జరిగింది. దీనిపై మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అనంతరం గతంలో మున్సిపల్ కార్యాలయంలో సానిటరీ ఇన్‌స్పెక్టర్ గా విధులు నిర్వహించిన బి. నగేష్‌ను వివరణ కోరగా ఆయన స్పందించకపోవడంతో అతన్ని జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేశారు. దీనిపై విచారణను త్రీమెన్ కమిటీకి అప్పగించి, జిల్లా కలెక్టర్ పూర్తి నివేదికను తెప్పించుకున్నారు. ప్రస్తుతం మున్సిపల్ కార్యాలయంలో ఆర్డీఎంఏ షాహిద్ మసూద్ నగేష్ కు సంబంధించిన జాయినింగ్ అయిన నాటి నుంచి విధులు నిర్వహించిన కాలానికి సంబంధించిన ఫైళ్లను పరిశీలించి అతని స్టేట్మెంట్ రికార్డ్ చేసి దానిపై పూర్తి నివేదికను హైదరాబాద్ సీడీఎంఏ నివేదించనున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ గోనె అన్వేష్, ఆర్డీఎంఏ కార్యాలయ సూపరింటెండెంట్ గుర్రం శ్రీనివాస్ ఉన్నారు.

# టీఎస్ఎప్‌సెట్ ఫలితాలు విడుదల

- అగ్రికల్చర్, ఫార్మసీలో 88.25శాతం బాలురు
- 90.18శాతం బాలికల ఉత్తీర్ణత
- ఇంజినీరింగ్‌లో 74 38శాతం బాలురు, 75.85శాతం బాలికల ఉత్తీర్ణత
- ర్యాంకులను ఎగురేసుకు పోయిన ఏపీ విద్యార్థులు

**హైదరాబాద్, ప్రజానావ:** టీఎస్ఎప్‌సెట్ ఫలితాలు విడుదలయ్యాయి. జేఎన్‌టీయూ హైదరాబాద్‌లో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం ఈ ఫలితాలను విడుదల చేశారు. ఎప్‌సెట్ పరీక్ష లు రాసిన అభ్యర్థులు తమ ఫలితాలకు సంబంధించిన ర్యాంకు కార్డులను టీఎస్ఎప్‌సెట్ వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. ఈ నెల 7 నుంచి 11 వరకు జరిగిన ఈఏపీసెట్ (ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ) పరీక్షలకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి సుమారు 3.35 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. అగ్రికల్చర్, ఫార్మసీలో 88.25శాతం బాలురు, 90.18 శాతం బాలికలు ఉత్తీర్ణత సాధించారు. ఇంజినీరింగ్‌లో 74.38శాతం బాలురు, 75.85 శాతం బాలికలు ఉత్తీర్ణత సాధించారు. రెండు విభాగాల్లోనూ బాలురే టాప్‌లో ఉన్నారు. తెలంగాణలో ఇదే మొదటి ఈఏపీసెట్. కాగా, ఈ పరీక్షకు అగ్రికల్చర్ , ఫార్మ విబాగాలకు 91,633 మంది విద్యార్థులు హాజరవగా.. వీరి శాతం 91.24 శాతం ఉంది. ఇంజనీరింగ్ విభాగంలో 2,40,618 మంది విద్యార్థులు హాజరయ్యారు. మొత్తంగా మొత్తం ఈఏపీసెట్ కి 3,32,251 మంది విద్యార్థులు హాజరయ్యారు. టీఎస్ఎప్‌సెట్ ఫలితాల్లో ఇంజనీరింగ్ విభాగంలో తొలి 9 ర్యాంకులను అబ్బాయిలు కైవసం చేసుకున్నారు. ఇందులో మొదటి రెండు ర్యాంకులు ఏపీ విద్యార్థులు సాధించారు. టాప్ 10 ర్యాంక్‌లో ఒక్క అమ్మాయి మాత్రమే నిలిచింది. ఇంజనీరింగ్ విభాగంలో ఫస్ట్ ర్యాంక్ సతివాడ జ్యోతిరాదిత్య – శ్రీకాకుళం, రెండవ ర్యాంక్ గొల్ల లేఖ హర్ష – కర్నూల్, మూడవ ర్యాంక్ రిషి శేఖర్ శుక్ల సాధించారు. ఇంజనీరింగ్ విభాగంలో టాప్ టెన్‌లో ఒక్క అమ్మాయి మాత్రమే నిలిచింది. ధనుకొండ శ్రీనిధి–విజయనగరం, 10వ ర్యాంక్ సాధించింది. విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆర్ లింబాద్రి ఫలితాలను విడుదల చేశారు. ఫలితాల వెల్లడి సందర్భంగా విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం మాట్లాడుతూ.. గతేడాది వరకు ఎంసెట్ పేరు మీద పరీక్షలు నిర్వహించామని, ఈసారి ఎంసెట్ పేరును మార్చి ఎప్‌సెట్‌ను మొదటి సారిగా నిర్వహించామని తెలిపారు. అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలకు 1,00,432 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా.. 91,633 మంది 91.24 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇక ఇంజినీరింగ్ విభాగానికి 2,54,750 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 2,40,618 మంది 94.45 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఉన్నత విద్య మండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి మాట్లాడుతూ.. ఈఏపీసెట్ రాసిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. గత పదేళ్లలో ఎన్నడూ లేనంతగా ఈసారి పరీక్షలకు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేశామని, పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించినట్లు తెలిపారు. గతంలో ఒక్కో షిఫ్ట్ లో 25 వేల మంది మాత్రమే పరీక్ష రాసేవారు. ఈసారి ఒక్కో షిఫ్ట్‌లో 50వేల మంది పరీక్ష రాసినట్లు ఆయన వెల్లడించారు. ఫలితాలు చూసి విద్యార్థులు ఆందోళన చెందవద్దని సూచించారు. త్వరలోనే కౌన్సెలింగ్ షెడ్యూలును విడుదల చేస్తానమని లింబాద్రి తెలిపారు. ఇంజినీరింగ్, అగ్రి రెండు స్ట్రీమ్‌లలోనూ ఏపీ విద్యార్థులదే మొదటి ర్యాంకు సాధించారు. ఇక ఎంసెట్ ఫలితాల్లో మొదటి రెండు ర్యాంకులు ఏపీ విద్యార్థులకే రావడం విశేషం.

# ధాన్యం కొనుగోళ్లలో ఉదాసీనత


- కల్లాల్లో తడిసి ముద్దయిన ధాన్యం
- అన్నదాతల ఆందోళనపై కానరాని చర్యలు
- మంత్రి ఉత్తమ్ తీరుపై విమర్శల వెల్లువ



**హైదరాబాద్, ప్రజానావ:** అకాల వర్షాల కారణంగా తెలంగాణలో రైతులు తీవ్రంగా నష్టపోయారు. కల్లాల్లోనే రోజుల తరబడి ధాన్యం. పడివుండడంతో వర్షాలకు తడిసి ముద్దయ్యింది. ధాన్యం సేకరణలో ప్రభుత్వం విఫలమ్యిం దని అంటూ విమర్శలు వెల్లువెత్తుతున్న వేళ..తాజాగా పౌరసరఫరాల మంత్రి ఉత్తమ్ రాజీనామా డిమాండ్ తెరపైకి వచ్చింది. రాజీనామా చేయాలని బిజెపి డిమాండ్ చేసింది. ధాన్యం కొనుగోళ్లో మంత్రిఒ ఉత్తమ్ నిర్లక్ష్యం కారణంగానే రైతులు నష్టపోయారని బిజెపి పక్షనేత ఏలేటి మహేశ్వర రెడ్డి చేసిన డిమాండ్ ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ధాన్యం కొనుగోళ్లపై ఆరా తీయకపోగా... అధికారులను ప్రశ్నించి, పరుగు పెట్టించాల్సిన మంత్రి పట్టించ రుకోవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తాయి. రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ నేతృత్వంలోనే ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ కొనసాగుతున్నది. కొనుగోళ్లు మందకొడిగా సాగకుండా ఎప్పటికప్పుడు అధికారులకు ఆదేశాలు జారీ చేయాల్సిన ఆ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పత్తా లేకుండా పోయారు. క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోళ్లలో అనేక సవాళ్లు ఎదురవుతున్నాయి. వాటన్నింటిపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, పరిష్కార మార్గాలను సూచిస్తూ, అధికారులను ముందుకు నడిపిస్తూ, కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతంగా పూర్తయ్యేలా చూడాల్సిన మంత్రి ఇప్పటివరకు ఒక్క సమీక్ష పెట్టిన దాఖలా లేకపోవడం గమనార్హం. సివిల్ సప్లయ్ కార్పొరేషన్ అప్పులపై గతంలో హడా వుడిగా సమీక్షలు పెట్టిన మంత్రి కొనుగోళ్లు ప్రారంభమై 45 రోజులు గడుస్తున్నా ఒక్కసారి కూడా ఆ దిశగా చూసింది లేదు. వ్యవసాయశాఖ మంత్రి సమీక్షలు నిర్వహిస్తున్నా, సీఎం సైతం ధాన్యం కొనుగోళ్లపై అధికారులతో చర్చిస్తున్నా కూడా పౌర సరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ మాత్రం ధాన్యం కొనుగోళ్ల ఊసెత్తకపోవడం చర్చనీయాంశంగా మారింది. దీంతో మంత్రి ఉన్నారా? లేరా? అన్న సందేహాలు వెలువడుతున్నాయి. రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై ప్రభుత్వం, అధికార యంత్రాంగం ఉదాసీనత ఫలితంగా రాష్ట్ర వ్యాప్తంగా కల్లాల్లో ఎక్కడికక్కడ ధాన్యం తడిసి పోయింది. కురుస్తున్న వర్షాలతో ధాన్యం తడిసి రైతుల కళ్లల్లో ఏమీ చేయలేని ధైన్యం కనిపిస్తున్నది. బోనస్ సంగతేమో కానీ ఉన్న ధాన్యాన్ని కూడా ప్రభుత్వం సకాలంలో కొనడంలేదని రైతన్నలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సత్వరమే మద్దతు ధరతో తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేసి ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పుడు ధాన్యం కొనుగోలు, రవాణా ఇలా అడుగడుగునా ప్రభుత్వ నిర్ల క్ష్యం స్పష్టంగా కనబడుతున్నది. ధాన్యం కొ నుగోళ్ల ప్రక్రియ రోజుల తరబడి కొనసాగుతుండటంతో రైతన్నలు కల్లాల వద్దే పడిగాపులు కాస్తున్నారు. అనేక చోట్ల వర్షాలతో కల్లాల్లోని ధాన్యం తడిసిముద్దయితున్నది. ధాన్యాన్ని ఆరబెట్టడం, మళ్లీ తడిసిపోవడంతో రైతన్నలు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. రాష్ట్రంలో ఈ యాసంగిలో దాదాపు 75.40 లక్షల టన్నుల ధాన్యం వస్తుందని అధికారులు అంచనా వేశారు. ధాన్యం సేకరణ కోసం ఆర్భాటంగా ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 7,151 కొనుగోలు కేంద్రాల ను ఏర్పాటు చేసింది. నెలన్నర గడుస్తున్నప్పటికీ కేంద్రాల్లో 2,241 చోట్ల ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియనే ప్రారంభం కాలేదని తెలుస్తున్నది. ఇప్పటివరకు 27 లక్షల టన్నులు మాత్రమే.. అంటే దాదాపు సగానికి తక్కువనే కొనుగోలు చేశారని అధికారిక గణాంకాలే వెల్లడిస్తున్నాయి.

## రామమందిరం పేరుతో
# మోడీ రాజకీయం

- బుల్‌డోజర్లతో కూలుస్తారంటూ మత విద్వేషాలు
- రామాలయానికి పునాది పడ్డదే రాజీవ్ హయాంలోనే..
- కాంగ్రెస్ అప్పుడే అధికారంలోకి వచ్చివుంటే నిర్మాణం జరిగేది
- బీజేపీ లాగా కాంగ్రెస్ రాజకీయాలకు రాముడిని వాడుకోలే
- మోడీ వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



**హైదరాబాద్, ప్రజానావ:** ప్రధాని మోదీ ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తున్నాడని.. కాంగ్రెస్ వస్తే రామాలయాన్ని బుల్డోజర్‌తో కూల్చేస్తారంటూ ప్రచారం చేయడం దారుణమని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేర్కొన్నారు. మోదీ మత విశ్వాసాలను రెచ్చగొట్టుతున్నాడని.. ఆయన తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలన్నారు. రామాలయం దేవాలయ గేట్స్ తెరిచింది దివంగత ప్రధాని రాజీవ్ గాంధీయే అని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. కోర్టు తీర్పును గౌరవించి హిందువుల మనోభావాలు గౌరవించే విధంగా రామ్ లల్లా గేట్స్ తెరిచింది రాజీవ్ గాంధీయేనని జీవన్ రెడ్డి వెల్లడించారు. దేవాలయ గేట్స్ తెరిచినప్పుడు మోదీ ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. 1989లో శిలన్యాస్ చేశారు.. అప్పుడు ప్రధాని రాజీవ్ గాంధీ. గుడి శంకుస్థాపనకి అనుమతి ఇచ్చింది రాజీవ్ గాంధీ. 1989లో రాజీవ్ గాంధీ అధికారం లోకి వస్తే అప్పుడే రామాలయం పూర్తి అయ్యేదని అన్నారు. ఫైజాబాద్ కోర్ట్ తీర్పు ను గౌరవించి 1989 లో అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీ అని గుర్తు చేశారు. అయోధ్య రామ్ లాల్లో గేట్లు తెరిచాడన్నారు. రామ మందిరం అంకురార్పణ రాజీవ్ గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు జరిగిందన్నారు. ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కాంగ్రెస్ విఫలమైంద న్నారు. రామ మందిర్ నిర్మాణ జాప్యానికి బీజేపీనే కారణమని కీలక వ్యాఖ్యలు చేశారు. లేదంటే 20 ఏండ్ల ముందు నిర్మాణం పూర్తి అయ్యేదన్నారు. అప్పుడు మోడీ ఎక్కడ ఉన్నాడన్నారు. వాస్తవాలను కప్పి పుచ్చడానికి మోడీ ప్రయత్నం చేస్తున్నాడని తెలిపారు. మత సామరస్యానికి కట్టుబడి ఉన్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. విద్వేషాలను రెచ్చగొట్టే పార్టీ బీజేపీ అన్నారు. శ్రీ రాముణ్ణి రాజీవ్ గాంధీ ఆదర్శంగా తీసుకున్నాడని తెలిపారు. న్యాయ స్థానం తీర్పును ఎవరైనా గౌరవించాలన్నారు. బీజేపీ న్యాయ స్థానం ఆసరాగా తీసుకుని నిర్మాణం చేసిందన్నారు. బీజేపీ ఎన్నికల కోసం గుడిని వాడుకోవడం వల్లనే వివాదం జరిగిందన్నారు.. దేశంలో మత విశ్వాసాలు రెచ్చగొట్టడంతో ఈ అంశం తీవ్రం అయ్యింది. దేశంలో ధార్మిక చింతనను పెంపొందించింది రాజీవ్ గాంధీ. ఆయన ప్రధానిగా ఉన్నపుడు దూరదర్శన్‌లో రామాయణ, మహా భారతాలు ప్రసారమయ్యాయి. ఆదర్శ దేవుడిగా.. పాలనలో ప్రజాభిప్రాయాన్ని విలువని ఇచ్చింది శ్రీరాముడు. దూరదర్శన్‌లో ఎవరి ఆలోచన విధానానికి అనుగుణంగా టెలికాస్ట్ అయ్యాయి? హిందువుల మనోభావాలు గౌరవించేది గాంధీ కుటుంబం. సెక్యులరిజం అంటే అందరి భావలను గౌరవించడమే‘ అని జీవన్ రెడ్డి పేర్కొన్నారు.

# ప్రజ్వల్ కేసులో నోరు విప్పిన దేవేగౌడ

**బెంగళూరు, మే 18 :** మనవడు, హాసన ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ వీడియోల వ్యవహారంలో జేడీఎస్ అధినేత దేవెగౌడ మొదటిసారి స్పందించారు. ఈ కేసు నుంచి ఎవరూ తప్పించుకోకూడదన్నారు. ఇందులో చాలా మందికి ప్రమేయం ఉందని, వారిని కూడా వదిలిపెట్టకూడదని వ్యాఖ్యానించారు. ఈ మేరకు జాతీయ మీడియాతో మాట్లాడారు. ‘ప్రజ్వల్ ప్రస్తుతం దేశంలో లేడు. చట్టప్రకారం చర్యలు ఉండాలని ఇప్పటికే హెచ్‌డీ కుమారస్వామి చెప్పాడు. ఈ కేసులో ప్రమేయం ఉన్న ఇతర వ్యక్తుల పేర్లు చెప్పను కానీ.. వారిపై కూడా చర్యలు ఉండాలని దేవెగౌడ అన్నారు. ఇదిలా ఉంటే.. ప్రజ్వల్‌తో తనకు ఎలాంటి కాంటాక్ట్ లేదని కుమారస్వామి చెప్పారు. కర్ణాటకలో ఉన్న సమయంలో కూడా టచ్‌లో లేనన్నారు. అతడి వెంట పరిగెత్తాలా ఏంటని ప్రశ్నించారు. మరో పక్క, కిడ్నాప్ కేసుకు సంబంధించి కర్ణాటక మాజీ మంత్రి, ప్రజ్వల్ తండ్రి హెచ్‌డీ రేవణ్ణకు ఇటీవల బెయిల్ వచ్చింది. తనయుడి లైంగిక దౌర్జన్యం ఆరోపణలకు సంబంధించి బాధిత మహిళను అపహరించిన కేసులో మే 4న ఆయన్ను ప్రత్యేక దర్యాప్తు బృందం అరెస్టు చేసింది.




# కాంగ్రెస్‌ను ఆవరించిన ఔరంగజేబు ఆత్మ

- ముస్లింలకు రిజర్వేషన్లు ధారాదత్తం చేసే యత్నాలు
- దేశాభివృద్ధి లక్ష్యంగా బిజెపి పోరాటం
- యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ఘాటు విమర్శలు

**నాసిక్, మే 18 :** వారసత్వ పన్నును ప్రవేశపెట్టాలన్న కాంగ్రెస్ ఆలోచనపై ఉత్తర్ ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ శనివారం విమర్శలు గుప్పించారు. మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు ఆత్మ కాంగ్రెస్ పార్టీలో చొరబడినట్లు ఉందని ఆయన వ్యాఖ్యానించారు. నాసిక్ జిల్లాలోని మాలెగావ్ పట్టణంలో శనివారం ఒక ఎన్నికల ప్రచార సభలో యోగి ప్రసంగిస్తూ తమ పార్టీ కేవలం అధికారం కోసమే ఎన్నికల్లో పోటీ చేయడం లేదని, దేశాభివృద్ధే తమ పార్టీ లక్షమని చెప్పారు. ప్రధానిగా మరోసారి నరేంద్ర మోడీ బాధ్యతలు చేపట్టడం నిస్సందేహమని, బిజెపి, ఎన్‌డిఎ మిత్రపక్షాలు దేశానికి భద్రతను సమకూరుస్తాయని ఆయన ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీకి, ఇండియా కూటమికి నాయకుడు కాని, విధానం కార్ధార్యనికత కాని లేవని, కాంగ్రెస్ మ్యానిఫెస్టో ముస్లిం లీగ్ మ్యానిఫెస్టోలా ఉందని యోగి ఆరోపించారు. ఎస్‌సి, ఎస్‌టిల రిజర్వేషన్లను ముస్లింలకు ధారాదత్తం చేయాలని కాంగ్రెస్ భావిస్తోందని కూడా ఆయన ఆరోపించారు. ఔరంగజేబు విధించిన జిజియా తరహాలో ఉందని, ఔరంగజేబు ఆత్మ కాంగ్రెస్‌లో చొరబడిందని యోగి విమర్శించారు. కాంగ్రెస్, ఇండియా కూటమికి ఎన్నికల్లో గెలవడం దేశాన్ని లూటీ చేయడానికి ఒక మార్గమని ఆయన ఆరోపించారు. బిజెపికి మాత్రం ప్రపంచంలో బలమైన శక్తిగా భారత్‌ను తయారుచేయడమేనని ఆయన తెలిపారు. 2014 తర్వాత నుంచి ప్రపంచంలో భారత్ ప్రతిష్ట పెరిగిందని ఆయన చెప్పారు. 2014కి ముందు దేశ సరిహద్దులు అభద్రతతతో, ఉగ్రవాదుల చొరబాట్లు, పేలుళ్లతో దద్దరిల్లేవని యోగి చెప్పారు. 2014కి ముందు దేశంలో ప్రతి హిందు పండుగ ముందు అల్లర్లు జరగడం సర్వసాధారణంగా ఉండేదని కూడా ఆయన వ్యాఖ్యానించారు. అయోధ్యలో రామాలయ నిర్మాణం 140 కోట్ల భారత ప్రజల మనోభావాలకు ప్రతిరూపమని ఆయన తెలిపారు. ప్రతిపక్ష కూటమి అధికారంలోకి రాకుండా శ్రీరాముడే చూసుకుంటాడని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పాకిస్తాన్‌కు అనుకూలంగా మాట్లాడేవారంతా ఆ దేశానికి వెళ్లిపోయి ఆ దేశంలో భిక్షాటన చేసుకోవాలని యోగి పిలుపునిచ్చారు. ఆ దేశాన్ని కీర్తించే వారికి భారత్‌లో చోటు లేదని ఆయన స్పష్టం చేశారు. భారత్‌లో తింటూ పాకిస్తాన్ భజన చేసేవారికి ఈ దేశంలో స్థానం లేదని ఆయన చెప్పారు. పాకిస్తాన్ మొత్తం జనాభా 25 కోట్లు అయితే మోడీ గత పదేళ్లలో భారత్‌లోని 25 కోట్ల మందిని పేదరికం ఉంచి బయటకు తెచ్చారని యోగి చెప్పారు. మౌలికర్యాలకు సంబంధించి మోడీ నాయకత్వంలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఆయన తెలిపారు.

# ఇంటినుంచే ఓటు వేసిన మాజీ ప్రధాని మన్మోహన్

**న్యూఢిల్లీ, మే 18 :** భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్, మాజీ ఉపరాష్ట్రపతి హమీద్ అన్సారీ, బీజేపీ సీనియర్ నేత మురళీ మనోహర్ జోషి ఢిల్లీలో ఓటు వేశారు. లోక్‌సభ ఎన్నికల కోసం ఇంటి నుంచి ఓటు వేశారు. ఈసారి ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు ఎన్నికల సంఘం ప్రత్యేక ఏర్పాట్లు చేసిన సంగతి తెలిసిందే. 85 ఏళ్లు పైబడిన వృద్ధులు, వికలాంగ ఓటర్లకు ఇంటి నుంచే ఓటు వేసేందుకు అవకాశం కల్పించింది. ఈ క్రమంలోనే వాళ్లు ఇంటి నుంచి ఓటు వేశారు. లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి నాలుగు దశల పోలింగ్ పూర్తి కాగా.. మిగిలిన మూడు దశల ఓటింగ్‌కు సంబంధించిన ప్రచారం జోరుగా సాగుతోంది. మే 25న ఢిల్లీలో ఆరో దశ పోలింగ్ జరగనుంది. ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు ఢిల్లీలోని ఎన్నికల సంఘం 85 ఏళ్లు పైబడిన వృద్ధులు, వికలాంగ ఓటర్లకు ఇంటి నుంచే ఓటు వేసే విధానాన్ని ప్రారంభించింది. ఇందులో భాగంగా.. మే 17న మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్, ఆయన భార్య



గురుశరణ్ కౌర్ న్యూఢిల్లీ లోక్‌సభ స్థానానికి తమ ఇంటి నుంచే ఓటు వేశారు.

# ఆస్తికోసం దారుణం

- తల్లీ కూతుళ్లను హత్య చేసిన దుండగుడు

**ఖమ్మం, మే 18 :** ఖమ్మం జిల్లాలో దారుణం జరిగింది. ఆస్తి కోసం ఓ వ్యక్తి తన తల్లి, ఇద్దరు కూతుళ్లను హతమార్చాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తల్లాడ మండలం గోపాల పేట గ్రామానికి చెందిన పిట్టల వెంకటేశ్వర్లు తల తల్లితో పాటు ఇద్దరు కుమార్తెలను హత్య చేశాడు. తన పేరుపై ఆస్తి రాసివ్వలేదని కోపం పెంచుకున్న వెంకటేశ్వర్లు.. తల్లి పిచ్చమ్మ (60) ను గొంతు నులిమి హతమార్చాడు. అనంతరం ఇద్దరు కుమార్తెలు నీరజ(10), ఝాన్సీలను చంపి పరారయ్యాడు. స్థానికుల సమాచారంతో అక్కడికి చేరుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పొలం తన పేరుపై రాయాలని కొన్నేళ్లుగా తల్లిని వెంకటే శ్వర్లు వేధిస్తున్నట్లు సమాచారం. వెంకటేశ్వర్లు ఓ మహిళతో వివాహేతర సంబంధం కొనసా గిస్తూ.. రెండేళ్ల క్రితం భార్యను హతమార్చినట్లు స్థానికులు చెబుతున్నారు.

## సీఎం రేవంత్‌తో
# సినీ దర్శకుల భేటీ

- డైరెక్టర్స్ డే సెలబ్రేషన్స్‌కు ఆహ్వానం
- బృందంతో కలసిని వారిలో రామ్‌గోపాల్ వర్మ

**హైదరాబాద్, ప్రజానావ:** ఆదివారం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో డైరెక్టర్స్ డే సెలబ్రేషన్స్‌ను తెలుగు ఫిలిం డైరెక్టర్స్ అసోసియేషన్ ఘనంగా నిర్వహించబోతోంది. ఈ వేడుక రావాల్సిందిగా అసోసియేషన్ సభ్యులు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానం అందజేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు వీరశంకర్, వైస్ ప్రెసిడెంట్ వశిష్ట, దర్శకులు అనిల్ రావిపూడి, హరీశ్ శంకర్ శుక్రవారం సాయంత్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ఆహ్వానాన్ని అందజేశారు. డైరెక్టర్స్ డే సెలబ్రేషన్స్ వేడుకకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తానని చెప్పినట్లు ఫిలిం డైరెక్టర్స్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. తెలుగు ఫిలిం ఇండస్టీ అభివృద్ధి కోసం రేవంత్ రెడ్డికి మంచి విజన్ ఉందని, ప్రపంచ సినిమాకు టాలీవుడ్ హబ్‌గా మారేలా చేద్దామని సీఎం చెప్పినట్లు టీఎఫ్‌డీఏ అధ్యక్షుడు వీరశంకర్ తెలిపారు. వీర శంకర్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి గారిని నేను, హరీశ్ శంకర్, అనిల్ రావిపూడి, వశిష్ట కలిశాం. ఐదు నిమిషాలు మాట్లాడాలని కోరితే.. సుమారు గంట సేపు మాతో మాట్లాడారు. సినిమా ఇండస్ట్రీ గురించి సీఎం మాట్లాడటం చాలా సంతోషంగా అనిపించింది. చిత్ర పరిశ్రమ అభివృద్ధి గురించి సీఎం గారి విజన్‌కు ఆశ్చర్యం వేసింది. ప్రపంచ సినిమా హబ్‌గా టాలీవుడ్ మారాలని, ఆ దిశగా ప్రభుత్వం సహకారం అందిస్తుందని చెప్పారు. వరల్డ్ క్లాస్ ఫిలిం ఇనిస్టిట్యూట్ హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తే బాగుంటుందని సూచించాం. డైరెక్టర్స్ డేను ప్రపంచమంతా గుర్తుపెట్టుకునేలా ఈ ఈవెంట్ చేస్తున్నాం. సీఎం తప్పకుండా వస్తామని మాటిచ్చారు’ అని చెప్పారు.



## ధాన్యం సేకరణ పూర్తిపై రైతుల హర్షం

### అధికారులకు నేరెళ్ల అన్నదాతల కృతజ్ఞతలు

**తంగళ్లపల్లి, ప్రజానావ :** తమ గ్రామంలో ముందస్తుగానే కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యాన్ని సేకరించి ఖాతాల్లో డబ్బులు వేయించిన జిల్లా అధికారులకు నేరెళ్ల రైతులు కృతజ్ఞతలు తెలిపారు. కొనుగోలు వేగంగా పూర్తి చేయడం పై హర్షం వారు వ్యక్తం చేశారు. రాజన్న సిరిసిల్ల తంగళ్లపల్లి మండలంలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లులను అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ పరిశీలించారు. తంగళ్లపల్లి మండలంలోని నేరెళ్ల, బస్వాపూర్ లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలు, అలాగే పలు రైస్ మిల్లులు పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల్లో రిజిస్టర్లు తనిఖీ చేశారు. కొనుగోళ్ల ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని, కొనుగోలు వివరాలు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో ట్యాబ్ ఎంట్రీ చేయాలని నిర్వాహకులకు సూ చించారు. తరలింపు కోసం లారీలు సకాలం లో వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశిం చారు. ఈ సందర్భంగా రైతులు అతను కలెక్టర్ తో మాట్లాడారు. ఇక్కడ జిల్లా పౌర సరఫరాల అధికారి జితేందర్ రెడ్డి పాల్గొన్నారు.



## 5లోగా యూనిఫామ్‌లను పూర్తిచేయాలి

**గంభీరావుపేట, ప్రజానావ:** వచ్చే నెల 5వ తేదీలోగా విద్యార్థుల స్కూల్ డ్రెస్ యూనిఫాంలను పూర్తిచేయాలని అడిషనల్ డీఆర్డీఓ శ్రీనివాస్ మహిళా సంఘాలకు సూచించారు. శనివారం ఆయన గంభీరావుపేట, ఎల్లారెడ్డిపేటలో మహిళా సంఘాలను కలిసి పలు సూచనలు, సలహాలిచ్చారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ కార్యక్రమాన్ని అనుకున్న విధంగా అనుకున్న సమయంలో పూర్తి చేయా లన్నారు. సంఘాలకు కావాల్సిన కటింగ్ మిష న్లు అవసరం మేరకు కొనుగోలు చేసి వినియోగం తీసుకురావాలని అధికారులకు సూచించారు.

## గ్యాస్ సిలిండర్ లీకేజీ, చేపల గుడిసె దగ్ధం

**గద్వాల, ప్రజానావ:** జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం పెంచికలపాడు స్టేజీ దగ్గర ప్రమాదవశాత్తు గ్యాస్ లీకై ఓ పూరి గుడిసె దగ్ధమైంది. గట్టు మండలం ఆరగిద్ద గ్రామానికి చెందిన మారెప్ప పెంచికలపాడు గ్రామా స్టేజ్ వద్ద పూరి గుడిసె నిర్మించుకొని చేపల ఫ్రై చేసి వినియోగదారులకు విక్రయించేవాడు. శనివారం వంట చేస్తుండగా ప్రమాదవశాత్తు గ్యాస్ లీక్ అయి మంటలు చెలరేగాయి. మంటలు వ్యాపించి పూరి గుడిసె అగ్నికి అహుతైంది. ఈ ఘటనలో వంటసామాగ్రి, ప్రిజ్ వస్తువులు కాలిపోయాయి. సుమారు రూ. 1.50 లక్షల ఆస్తి నష్టం వాటిలిందని, ప్రభుత్వపరంగా ఆదుకోవాలని బాధితుడు కోరారు.



బీజేపీఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డితో పాటు ఇతర నేతలు శనివారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల సమస్యలు పరిష్కరించాలని, వరికి క్వింటాల్‌కు రూ. 500 బోనస్ చెల్లించాలని వినతిపత్రం అందించారు.
– ఖైరతాబాద్, ప్రజానావ



మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా ఘట్కేసర్ మండలం ఎదులాబాద్ లక్ష్మీనారాయణ చెరువులో జవహర్ నగర్ డంపింగ్ యార్డు వ్యర్థాలు కలవడంతో వేలాది చేపలు మృత్యువాత పడ్డాయి. దాదాపు 700కుటుంబాలు ఈ చెరువుపై ఆధారపడి జీవనం కొనసాగిస్తుండగా, రైతులు ఈ నీళ్లపైనే ఆధారపడి పంటలు పండిస్తున్నారు. ప్రభుత్వం స్పందించి డంపింగ్ యార్డును మరో చోటుకి తరలించాలని గంగపుత్రులతో పాటు రైతులు వేడుకుంటున్నారు. లేదంటే ఎదులాబాద్ జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ వద్ద గ్రామస్తులతో కలిసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు.
– జవహర్‌నగర్, ప్రజానావ

# పది రోజుల్లో ధాన్యం సేకరణ పూర్తి

- 31,201 మంది రైతుల నుంచి 2,08,566 మెట్రిక్ టన్నుల కొనుగోలు
- 2,02,125 మెట్రిక్ టన్నుల ధాన్యం రైస్ మిల్లులకు తరలింపు
- 28,612 రైతుల ఖాతాల్లో రూ.344 కోట్లు జమ
- రాజన్న సిరిసిల్ల అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్



**సిరిసిల్ల, ప్రజానావ:** జిల్లాలో (2023-24)హొయాసంగి సీజన్ ధాన్యం సేకరణ మరో పది రోజుల్లో పూర్తికానుందని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లాలో ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రాలు 259 ధాన్యం కొనుగోలు కేంద్రాలు జిల్లా వ్యాప్తంగా ప్రారంభించామని వెల్లడించారు. ఐకేపీ, పిఎసిఎస్ డీసీఎంఎస్, మెప్మా ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని వివరించారు. ఇప్పటిదాకా దాదాపు 31,201 మంది రైతుల నుంచి 2,08,566 మెట్రిక్ టన్నుల కొనుగోలు చేసి,హ2,02,125 మెట్రిక్ టన్నుల ధాన్యం రైస్ మిల్లులకు తరలించామని తెలిపారు. 28,612 రైతుల ఖాతాల్లో రూ. 344 కోట్లు జమ చేశామని వెల్లడించారు.

### శిక్షణ అందించి ఏర్పాట్లు

ఏడాది యాసంగి సీజన్ ధాన్యం సేకరణ కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశాల మేరకు అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ పక్కా ప్రణాళికతో ధాన్యం సేకరణకు ఏర్పాటు చేయించారు. ముందస్తుగా ఆయా కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు పలుమార్లు శిక్షణ ఇప్పించారు. అలాగే కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తూకం వేసే యంత్రాలు, తేమ శాతం కొలిచే యంత్రాలు, టార్పాలిన్ తదితర సామాగ్రి ముందుగానే తరలించేలా ఏర్పాటు చేశారు. ఈసారి నూతనంగా ఐరిష్ యంత్రాన్ని కూడా ప్రవేశపెట్టారు. అలాగే ఏప్రిల్ ఒకటో తారీఖున జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే తమ ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందేలా విస్తృతంగా అవగాహన ఏర్పాటు చేశారు.

### ఎప్పటికప్పుడు వాతావరణ సమాచారం

జిల్లాలోని రైతులకు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు వాతావరణ శాఖ సమాచారాన్ని అధికారులు ఎప్పటికప్పుడు చేరవేశారు. ఏ రోజు వర్షం కురిసే అవకాశం ఉందో ముందస్తుగానే సమాచారం అందించడంతో ధాన్యాన్ని తడవకుండడా టార్పాలిన్లు అందజేసి జాగ్రత్తగా కాపాడే చర్యలు చేపట్టారు. లారీలను కూడా అందుబాటులో ఉంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించారు.

### పౌర సరఫరాల శాఖ కమిషనర్ తనిఖీ

జిల్లాలోని తంగళ్లపల్లి మండలం నేరెళ్ల అలాగే పలు కొనుగోలు కేంద్రాలను పౌరసరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహన్ ఈ నెల 8వ తేదీన తనిఖీ చేశారు. నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. దాన్యం తడవకుండా కింద పైన టార్పాలిన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యం వెంట వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని ట్యాబ్ ఎంట్రీలు ఆన్‌లైన్‌లో వేగంగా పూర్తి చేసి రైతుల ఖాతాల్లో డబ్బులు వేయాలని ఆదేశించారు. కమిషనర్ పర్యటనతో కొనుగోలు కేంద్రాల్లో పటిష్ట చర్యలు చేపట్టి ధాన్యం కొనుగోలు వేగంగా పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. జిల్లాలో ముందస్తుగానే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి దాన్యం సేకరించడంతో పలువురు రైతులు హర్షం వ్యక్తం చేశారు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దాన్యం సేకరించి తమ ఖాతాలో డబ్బులు జమ చేసిన అధికారులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

**పక్కా ప్రణాళికతో సేకరణ**

జిల్లాలో యాసంగి సీజన్ ధాన్యం సేకరించేందుకు పక్కా ప్రణాళిక రూపొందించాం. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు శిక్షణ ఇప్పించి, వారికి కావాల్సిన యంత్రాలు ఇప్పించాం. రైతులకు ఇబ్బందులేకుండా కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాటు చేయించాం.

– ఖీమ్యా నాయక్ ,అదనపు కలెక్టర్

## చిరుతపులి కలకలం

**చందుర్తి, ప్రజానావ:** రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలంలో చిరుతపులి కలకలం రేపింది. గోరిలాల్వ నల్లగుంట ప్రాంతంలో చిరుతపులి చిట్టపురం గంగాధర్ అనే రైతుకు చెందిన గేదె దూడపై దాడి చేసి చంపింది. గేదె దూడను గుడిసెలో కట్టేసి ఉంచామని రాత్రి సమయంలో చిరుత దాడి చేసి చంపిందని రైతు తెలిపాడు. గుడిసె చుట్టూ చిరుత కాలి వెలిముద్రలు కనిపించినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. ఏడాది పాటు కాపాడుకున్న లేగదూడను చిరుత చంపడంతో గంగాధర్ కన్నీరుమున్నీ రయ్యాడు.

నల్లగుట్ట ప్రాంతంలో చిరుతపులి సంచరిస్తుం దన్న విషయం తెలియడంతో ఆ ప్రాంత రైతులు భయాందోళనకు గురవుతున్నారు.

## అబుదాబి బాప్స్ మందిరాన్ని సందర్శించిన ప్రభుత్వ విప్ ఆది

**అబుదాబి:** అబుదాబిలోని ప్రతిష్ఠాత్మక బాప్స్ హిందు మందిరంలో శనివారం జరిగిన సత్యనారాయణ వ్రతం, రుద్రాభిషేకం కార్యక్రమాల్లో ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యుడు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఆలయ ప్రాంగాణానికి యూఏఈ ఎన్నారై సెల్ అధ్యక్షుడు యస్వీ రెడ్డితో కలిసి వచ్చిన శ్రీనివాస్‌కు కార్యక్రమ నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. మందిరాన్ని పూర్తిగా చూసిన ఆయన దాని శిల్ప నైపుణ్యతకు మంత్రమగ్ధుడయ్యారు. అనంతరం ఆది శ్రీనివాస్‌ను వేదపండితులు ఆశీర్వదించారు. దక్షిణ కాశీగా ప్రఖ్యాతిగాంచిన వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని కూడా అబుదాబి తరహా అధునీకరణకు ప్రయత్నం చేయాలని ఆయన్ను కొందరు ప్రవాసీయులు కోరగా, కేసీఆర్ ప్రభుత్వం వేములవాడ ఆలయాభివృద్ధి గురించి చెప్పింది కొండంత కానీ చేసిందేమీ లేదని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆలయ అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని చెప్పారు.

## 26న అమెరికాకు టీమిండియా తొలి బృందం



**ముంబై:** టీ20 వరల్డ్‌కప్‌లో పాల్గొనేందుకు భారత క్రికెట్ జట్టుకు చెందిన తొలి బృందం మే 26న అమెరికా బయలు దేరి వెళ్లనుంది. ఐపీఎల్ క్వాలిఫయర్ పోటీలు ముగిసిన తర్వాత భారత ఆటగాళ్లు విండీస్‌కు వెళతారు. తొలి బ్యాచ్‌లో కెప్టెన్ రోహిత్ శర్మ, వైస్ కెప్టెన్ హార్దిక్ పాండ్య, సూర్యకుమార్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్, అక్షర్ పటేల్, రిషబ్ పంత్, రింకు సింగ్, బుమ్రా తదితరులు అమెరికా బయల్దేరి వెళ్లనున్నారు. వీరు ఐపిఎల్‌లో ప్రాతినిథ్యం వహిస్తున్న జట్లు లీగ్ దశలోనే ఇంటిదారి పట్టడంతో వీరిని ముందుగానే అమెరికా పంపించాలని బిసిసిఐ భావిస్తోంది. తొల బ్యాచ్‌లో ఈ ఆటగాళ్లను పంపించాలని బిసిసిఐ నిర్ణయించింది. ఇక 26న ఐపీఎల్ ఫైనల్ పోరు జరుగనుంది. ఈ సమరం ముగిసిన తర్వాతి రోజు మిగతా ఆటగాళ్లు అమెరికా వెళుతారు. వెస్టిండీస్, అమెరికాలు సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్న ఈ విశ్వకప్‌లో భారత్‌తో సహా 20 జట్లు పోటీపడుతున్నాయి. ఈ టోర్నీలో టీమిండియా తన తొలి మ్యాచ్‌ను జూన్ ఐదు ఐర్లాండ్‌తో ఆడనుంది. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో జూన్ 9న, 12న అమెరికాతో, 15న కెనడాతో భారత్ తలపడనుంది. కాగా, భారత్ ఆడే మూడు మ్యాచ్‌లకు న్యూయార్క్, ఒక పోటీకి ఫ్లోరిడా ఆతిథ్యం ఇస్తున్నాయి. మరోవైపు మెగా టోర్నమెంట్ కోసం రోహిత్ శర్మ సారథ్యంలోని 15 మందితో కూడిన జట్టును బీసీసీఐ ఇప్పటికే ఎంపిక చేసిన సంగతి తెలిసిందే.

## నిఖత్ జరీన్‌కు స్వర్ణం

**అస్తానా:** ప్రతిష్ఠాత్మకమైన ఎలొర్డా కప్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్‌కు చెందిన స్టార్ బాక్సర్ నిఖత్ జరీన్ స్వర్ణ పతకం సాధించింది. కజకిస్తాన్ వేదికగా ఈ పోటీలు జరుగుతున్నాయి. మహిళల 52 కిలోల విభాగంలో తెలంగాణ సంచలనం నిఖత్ జరీన్ పసిడి పతకాన్ని సొంతం చేసుకుంది. శనివారం ఏకపక్షంగా సాగిన ఫైనల్లో నిఖత్ 50 తేడాతో కజకిస్థాన్‌కు చెందిన జజీరా ఉరక్‌బయొవాను ఓడించింది. ఆరంభం నుంచే నిఖత్ ఆధిపత్యం చెలాయించింది. ప్రత్యర్థికి ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా ఆడుతూ అలవోక విజయంతో పసిడి పతకాన్ని దక్కించుకుంది. మహిళల 48 కిలోల కేటగిరీలో భారత్‌కే చెందిన మీనాక్షి పసిడి సాధించింది. ఫైనల్లో మీనాక్షి 41 తేడాతో ఉజ్బెకిస్థాన్‌కు చెందిన రామొనొవా సైదాహన్‌ను ఓడించింది. ప్రత్యర్థి నుంచి మీనాక్షికి కాస్త ప్రతిఘటన ఎదురైంది. అయితే చివరి వరకు ఆధిక్యాన్ని కాపాడుకోవడంలో సఫలమైన మీనాక్షి స్వర్ణం గెలుచుకుంది. కజకిస్థాన్‌లోని అస్తానా నగరంలో జరిగిన పోటీల్లో భారత బాక్సర్లు రికార్డు స్థాయిలో 12 పతకాలు గెలుచుకున్నారు.

## టైటిల్ పోరుకు సాత్విక్ జోడీ

**బ్యాంకాక్:** థాయిలాండ్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో భారత్‌కు సాత్విక్ సాయిరాజ్ రాంకిరె డ్డి చిరాగ్ శెట్టి జోడీ టైటిల్ పోరుకు దూసుకెళ్లింది. అయితే మహిళల విభాగంలో అశ్విని పొన్నప్ప జంటకు చుక్కెదురైంది. సెమీఫైనల్లో పొన్నప్పతనీషా క్రాస్టొ జోడీ పరాజయం పాలైంది. థాయిలాండ్‌కు చెందిన రవిండా ప్రజొంగ్‌జయ్‌కి థరకుల్ జంటతో జరిగిన పోరులో భారత జంట ఓటమి చవిచూసింది. హెూరాహెూరీగా సాగిన సెమీస్‌లో థాయ్ జోడీ 2112, 2220 తేడాతో అశ్విని జంటను ఓడించింది. మరోవైపు పురుషుల సింగిల్స్‌లో సాత్విక్ జోడీ సెమీస్‌లో విజయం సాధించింది. తైవాన్‌కు చెందిన తంగ్ కైవిఎంసిలుతో జరిగిన సెమీస్ పోరులో సాత్విక్ జోడీ 2111, 2112 తేడాతో అలవోక విజయం అందుకుంది. ఆరంభం నుంచే దూకుడుగా ఆడిన భారత జంట సునాయాసయంగా రెండు సెట్లు గెలిచి టైటిల్ పోరుకు అర్హత సాధించింది.



## లాటరీ పద్ధతి ద్వారా ఖాళీలను భర్తీ చేస్తాం

### జోగులాంబ గద్వాల కలెక్టర్ సంతోష్

**గద్వాల, ప్రజానావ:** జోగులాంబ గద్వాల జిల్లాలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో డాటా ఎంట్రీ ఆపరేటర్ – 11, ఆఫీస్ సబార్డినెట్ – 09, ల్యాబ్ అటెండెంట్ – 03, థియేటర్ అసిస్టెంట్ – 01 కోసం ఇటీవల ఔట్ సోర్సింగ్ పద్ధతిలో నియామకాలు చేపట్టేందుకు ప్రకటన జారీ చేసిన విషయం తెలిసిందే. దీనిపై సెలక్షన్ కమిటీ అధ్యక్షులు, కలెక్టర్ బీఎం సంతోష్ ఒక ప్రకటన విడుదల చేశారు. స్థానికులను మాత్రమే పరిగణలోకి తీసుకొని అర్హుల నుంచి వచ్చిన దరఖాస్తుల వివరాలను చేసినట్లు పేర్కొన్నారు. డాటా ఎంట్రీ ఆపరేటర్ 672, ఆఫీస్ సబార్డినెట్ 1483, ల్యాబ్ అటెండెంట్ 201, థియేటర్ అసిస్టెంట్14 చొప్పున మొత్తం 2370 దరఖాస్తులను తీసుకోవడం జరిగిందన్నారు. ఈనెల 20న ప్రతి పోస్టుకు సంబంధించి పాత ఎంపీడీఓ కార్యాలయం వద్ద లాటరీ ద్వారా ఎంపిక చేస్తామని, ఈ విషయాన్ని దరఖాస్తుదారులు గమనించాలని ఆయన ప్రకటనలో పేర్కొన్నారు.

## పేకాటరాయుళ్ల అరెస్టు

**సారంగాపూర్, ప్రజానావ:** నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం బీరవెల్లి గ్రామానికి చెందిన ఏడుగురిని శనివారం అరెస్టు చేసినట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. ఎస్సై వివరాల ప్రకారం.. బీరవెల్లి గ్రామ శివారులో వీరంతా పేకాట ఆడుతుండగా, పక్కా సమాచారంతో వెళ్లి అరెస్టు చేసినట్లు చెప్పారు. వీరివద్ద నుంచి రూ.31వేలతో పాటు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

## ఎల్లారెడ్డిపేటలో రోడ్డు ప్రమాదం

### ఒకరికి తీవ్ర గాయాలు

**ఎల్లారెడ్డిపేట, ప్రజానావ:** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల తిమ్మాపూర్ గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్ కరికే వనిత, కూతురు తేజస్విని, కుమారుడు తేజ ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ప్రమాదం సంభవించింది. ఎల్లారెడ్డిపేట పాత బస్టాండ్ వద్ద నారాయణపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు గౌస్ రెండో కుమారుడు ఇర్ఫాన్ తార్ జీప్ తో వీరి ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో తేజస్వినికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకువచ్చి చికిత్స అందిస్తున్నారు.

# కౌంటింగ్ విధులను జాగ్రత్తగా నిర్వహించాలి

**నల్గొండ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరి చందన**



**నల్లగొండ, ప్రజానావ:** పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియపై శనివారం నల్గొండ కలెక్టరేట్ లోని ఉదయాదిత్య భవన్లో కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్లకు జరిగిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, నల్గొండ పార్లమెంటు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి దాసరి చందన హాజరయ్యారు. పార్లమెంట్ ఎన్నికల పోలిం గ్‌లో అధికారులు, సిబ్బంది బాగా పనిచే శారని, ఇదే ఉత్సాహంతో ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియలో పాల్గొని విజయవం తం చేయాలని కలెక్టర్ సూచించారు. కౌంటింగ్ టేబుల్ వద్ద పాటించాల్సిన నియమాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అలర్ట్‌గా ఉండాలన్నారు. కౌంటింగ్ ప్రక్రియ లో ఏ చిన్న సమస్య తలెత్తిన వెంటనే ఆర్వో, ఏఆర్ఓ ల దృష్టికి తీసుకురావాలన్నారు. ఏమాత్రం ఏమరుపాటుగా ఉన్న ఎన్నికల నియమావళి కింద చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ శిక్షణ కార్యక్రమానికి రెవిన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్ పులిచింతల నటరాజన్, డిఆర్డిఓ నాగిరెడ్డి, నల్గొండ దేవరకొండ, హుజూర్నగర్ సూర్యాపేట, చండూరు ఆర్డీవోలు, శిక్షణ కార్యక్ర మాల నోడల్ అధికారి జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రామిక్ లు హాజరయ్యారు.

# రాహుల్ గాంధీకి మద్దతుగా ఎన్నికల ప్రచారం



**అంబర్ పేట, ప్రజానావ:** కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి లక్ పతి యాదగిరి గౌడ్ ఆశాభావం వ్యక్తం చేశారు. శనివారం రాయ బరేలీలో రాహుల్ గాంధీకి మద్దతుగా యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ సలహాదారుడు వేణుగోపాల్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు నాగభూషణం, కైలాసపతి గౌడ్, బాలకృష్ణ, టీపీసీసీ కార్యదర్శి లక్ష్మణ్ యాదవ్ తదితరులు పాల్గొని ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లను చెయ్యి గుర్తుకు ఓటేసి రాహుల్ గాంధీని భారీ మెజార్టీతో గెలిపించి దేశంలో చరిత్ర సృష్టించాలని కోరారు. అనంతరం యాదగిరి గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ అంటేనే త్యాగాల పార్టీ అని, యావత్ దేశ ప్రజలు కాంగ్రెస్ వైపు ఉన్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిక స్థానాలు గెలుచుకుని రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమన్నారు.

# ఆంజనేయ స్వామి దేవాలయంలో పల్లకీ సేవ



**షాద్‌నగర్, ప్రజానావ:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మ గుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ భజనలతో భక్తులు ఊరేగింపు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతి శర్మ, అర్చకులు కృష్ణ, ప్రమోద్, సునీల్ పంతులు భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం భక్తులకు పట్టణానికి చెందిన మంగ రాజు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దేవాలయ అభివృద్ధికి, అన్నదాన కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలకు దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు శ్రీశైలం గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పులిమామిడి శ్రీశైలం గౌడ్, అన్నారం రఘు గౌడ్, గడ్డమీద రమేష్ ముదిరాజ్, రఘునందన్ రెడ్డి, లక్ష్మణ్, కిషన్ నాయక్, రాఘవేందర్, నారాయణ, కృష్ణయ్య, లక్ష్మికాంత్ రెడ్డి, కృష్ణచారి, శంకర్ గౌడ్ పాల్గొన్నారు.

# తుర్కపల్లిలో అఖండ సప్త కార్యక్రమం



**నారాయణఖేడ్, ప్రజానావ:** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండల పరిధిలోని తుర్కపల్లి గ్రామంలో అఖండ సప్త కార్యక్ర మాన్ని పండరీపూర్ భక్తులు ఘనంగా నిర్వహిస్తున్నారు. గత 18 సంవత్సరాలుగా తుర్కపల్లి గ్రామంలో అఖండ సప్త కార్యక్రమం నిర్వహిస్తున్న తుర్కపల్లికి చెందిన పండరీపూర్ భక్తులు నారాయణఖేడ్ మండల్ తుర్కపల్లి గ్రామంలో ప్రతి సంవత్సరం మహాలక్ష్మి జాతరకు ముందు అఖండ సప్త కార్యక్రమం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమం గత వారం రోజులుగా హనుమాన్ మందిర్ వద్ద భజన భజంత్రీలతో నిర్వహిస్తారు. అనంతరం సప్త ముగింపు రోజు గ్రామంలోని ప్రతి ఇంటి నుండి ఒక నిండు కడవలో కాలుష్యం బోనంగా తీసుకొని హనుమాన్ మందిర్ నుండి మహాలక్ష్మి, శివుని గుడి వరకు ఊరేగింపుగా వెళ్లి మహాలక్ష్మి అమ్మ వారికి ప్రదక్షణలు చేసి హనుమాన్ మందిర్ కు వెళ్తారు. అమ్మవారి జాతర మే 19 న బండ్లు, బోనాలతో అంగరంగ వైభోగంగా నిర్వహించడం జరుగుతుంది. జాతరలో కుస్తీ పోటీలు నిర్వహిస్తారు. చుట్టుపక్కల ఉన్న గ్రామ ప్రజలు పూజలు నిర్వహిస్తారు.

# రేపటి నుంచి యాదగిరిగుట్టలో లక్ష్మీనరసింహస్వామి జయంతి ఉత్సవాలు



**యాదాద్రి, ప్రజానావ:** యాదగిరీశుడి దివ్యక్షేత్రంలో ఈ నెల 20 నుంచి 22 వరకు లక్ష్మీనరసింహస్వామి జయంతి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో భాస్కర్‌రావు తెలిపారు. యాదగిరిగుట్టతో పాటు అనుబంధ ఆలయాలు పాతగుట్ట, దబ్బకుంటపల్లిలో జయంతి వేడుకలు జరుగుతాయని వెల్లడించారు. ఉత్సవాల్లో భాగంగా ఈనెల 20న ఉదయం తొలుత స్వస్తివాచనం, పుణ్యాహవచనం, లక్షకుంకుమార్చన పూజలతోపాటు తిరువెంకటపతి అలంకార సేవోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. సాయంత్రం మృత్స్యంగ్రహణం, అంకురార్పణ, హవనం, గరుడ వాహనం, పరవాసుదేవ అలంకార సేవలు నిర్వహించనున్నారు. 21న ఉదయం నిత్యమూలమంత్ర హవనం, లక్షపుష్పార్చన, కాళీయమర్ధన అలంకార సేవోత్స వం ఉంటుందన్నారు. సాయంత్రం నరసింహ మూల మంత్ర హవనం, నిత్య పూర్ణాహుతి, గర్భాలయంలోని మూలవరులకు సహస్ర కలశాభిషేకం, రాత్రి నరసింహ జయంతి, ఆవిర్భావం, మహానివేదన అనంతరం ఉత్సవాలు పరిసమాప్తం అవుతాయని తెలిపారు. పాతగుట్ట ఆలయంలో యథావిధిగా కొనసాగుతాయని ఆలయ ఈవో తెలిపారు. దబ్బకుంటపల్లిలోని నరసింహస్వామి ఆలయంలో ఈ నెల 22న ఉదయం స్వస్తివాచనం, విశ్వక్సేన పూజ, అభిషేకం, ఉదయం 11 గంటలకు స్వామివారి కల్యాణం, మహానివేదన, తీర్థప్రసాద గోష్టి ఆశీర్వచనం ఉంటుందన్నారు.

## యాదాద్రిలో ప్లాస్టిక్ వినియోగంపై నిషేధం

మరోవైపు పర్యావరణ పరిరక్షణలో భాగంగా యాదాద్రి ఆలయ పరిసరాల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధిస్తు కార్యనిర్వాహణాధికారి ఎ. భాస్కరరావు ఉత్తర్వులు జారీ చేశారు. దేవస్థానంలోని పలు విభాగాలకు ఈ ఉత్తర్వులు వర్తిస్తాయని తెలిపారు. ప్లాస్టిక్ కవర్లకు ప్రత్యామ్నాయంగా ప్లాస్టికేతర వస్తువులు మాత్రమే వాడాలని సూచించారు. ఈ నిషేధాన్ని సిబ్బంది విధిగా పాటించాలని ఆదేశించారు. దాని అనుగుణంగా ప్లాస్టిక్ వస్తువులు, ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్, ప్లాస్టిక్ కవర్స్ వంటి స్థానంలో ప్రత్యామ్నాయంగా ప్లాస్టికేతర వస్తువులను మాత్రమే వాడాలని ఆదేశాలు జారీ చేశారు.

## తిరుపతి తరహాలోనే భక్తుల డ్రెస్ కోడ్

యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలో నిత్య కల్యాణం, హెూమం, జోడు సేవలు వివిధ ఆర్జిత సేవల్లో పాల్గొనే భక్తులు తప్పనిసరిగా సంప్రదాయ దుస్తులు ధరించాలని ఆలయ ఈవో భాస్కర్ రావు తెలిపారు. ఆలయంలో జూన్ 1 నుంచి నియమాలు కచ్చితంగా అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానము తరహాలోనే యాదాద్రిలో భక్తులు వీఐపీ బ్రేక్ దర్శనానికి కూడా డ్రెస్ కోడ్ తప్పనిసరిగా పాటించాల్సి వస్తుందని ఆలయ ఈవో చెప్పారు. స్వామి వారి బ్రేక్ దర్శనానికి వచ్చే భక్తులకు తప్పనిసరిగా ఈ నిబంధన వర్తిస్తుందని పేర్కొన్నారు. అదేవిధంగా సాధారణ ధర్మ దర్శనం క్యూలైన్ లో వచ్చే భక్తులకు ఈ నియమం వర్తించదని పేర్కొన్నారు. సదరు విషయంపై భక్తులందరూ సహకరించాల్సిందిగా ఆయన కోరారు.



# క్షణికావేశంలో చేసిన తప్పులు రిపీట్ చేయవద్దు

**వికారాబాద్ జిల్లా జడ్జి శ్రీనివాస్ రెడ్డి**

**పరిగి, ప్రజానావ:** క్షణికావేశంలో చేసిన తప్పుల వల్ల మీరే కాకుండా మీ కుటుంబ సభ్యులు కూడా క్షోభ పడతారన్నారని వికారాబాద్ జిల్లా జడ్జి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం పరిగి సబ్ జైలును సందర్శించిన ఆయన ఖైదీల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. జైలు సూపరింటెండెంట్ రాజ్ కుమార్ జైలులో ఖైదీలకు కల్పిస్తున్న వసతులు, సౌకర్యాలను జడ్జికి వివరించారు. అనంతరం జడ్జి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మొదటిసారి చేసిన తప్పులు పునరావృతం కాకుండా చూసుకోవాలన్నారు. జైలు నుండి విడుదలైన తర్వాత రెండోసారి జైలుకు రాకుండా సత్ప్రవర్తనతో సమాజంలో మెలగాలని, కుటుంబ సభ్యుల పైన బాధ్యతతో వ్యవహరించాలన్నారు. ఆర్థిక స్తోమత లేని పేద ఖైదీలకు జిల్లా న్యాయ సేవ సంస్థ ద్వారా ఉచితంగా డిఫెన్స్ లేయర్ ను ఇవ్వడం, బెయిల్ మంజూరు చేయించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ డిఫెన్స్ లాయర్ రాము, వెంకటేష్, జైలు సిబ్బంది విశ్వనాథరావు, పరమయ్య, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతుకకు ఓటు వేయండి



**ఆత్మకూరు(ఎం), ప్రజానావ:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం బీఆరెస్ పార్టీ కార్యాలయంలో ప్రశ్నించే గొంతుకు ఓటు వేయండి అని బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు చుంచు నాగరాజు అన్నారు. ఉమ్మడి నల్లగొండ-వరంగల్-ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా బీఆరెస్ పార్టీకి చెందిన ఏనుగుల రాకేష్ రెడ్డికి మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రతి పక్షం బలంగా ఉంటేనే ప్రజాస్వామ్యం ఫరిడవిల్లుతుంది కాబట్టి పట్టబద్రులంతా ప్రభుత్వాన్ని ప్రశ్నించే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికే మొదటి ప్రాధాన్యత ఓటు వేయండి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ సెక్రటరీ జనరల్ గజ్జెల్లి మహేష్, కార్మిక విభాగం మండల సెక్రెటరీ జనరల్ కదిరి నవీన్, ఆలేరు నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శులు పంజాల రాజు, కూరెళ్ళ వినయ్, విద్యార్థి విభాగం మండల కార్యదర్శి కూరేళ్ల మణికుమార్, కొరటికల్ బీఆర్ఎస్వీ అధ్యక్షులు బొంత విఘ్నేష్ తదితరులు పాల్గొన్నారు.


# 123 క్వింటాళ్ల రేషన్ బియ్యం సీజ్



**ఆదిలాబాద్, ప్రజానావ:** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ప్రజా పంపిణీ బియ్యం సరిహద్దు రాష్ట్రమైన మహారాష్ట్రకు దర్జాగా తరలిపోతున్నాయి. శనివారం ఉదయం వేకువ జామున డిటి ఎన్ఫోర్స్మెంట్ అధికారులకు అందిన విశ్వాసనీయ సమాచారం మేరకు పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా చేస్తున్న టీఎస్ 02 యూఏ 1517 నెంబర్ గల హైచర్ వాహనాన్ని వాంకిడి మండలం సరండి టోల్ ప్లాజా వద్ద పట్టుకున్నట్లు డీటి ఎన్ఫోర్స్మెంట్ అధికారి రాజ్ కుమార్ తెలిపారు. అక్రమంగా కొనుగోలు చేసిన 123.30 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని 250 ప్లాస్టిక్ బస్తాలలో నింపి మహారాష్ట్ర కు తరలిస్తుండగా పట్టుకున్నామని చెప్పారు. ఆ బియ్యం బస్తాలను సీజ్ చేసి నిందితులు వాంకిడికి చెందిన షేక్ అస్రాఫ్, సిరిసిల్ల కు చెందిన ఒదెల మహేందర్ లపై 6ఏ కేసు నమోదు చేశామని ఎన్ఫోర్స్మెంట్ డిటి రాజ్ కుమార్ తెలిపారు.సపతి గౌడ్, బాలకృష్ణ, టీపీసీసీ కార్యదర్శి లక్ష్మణ్ యాదవ్ తదితరులు పాల్గొని ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లను చెయ్యి గుర్తుకు ఓటేసి రాహుల్ గాంధీని భారీ మెజార్టీతో గెలిపించి దేశంలో చరిత్ర సృష్టించాలని కోరారు. అనంతరం యాదగిరి గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ అంటేనే త్యాగాల పార్టీ అని, యావత్ దేశ ప్రజలు కాంగ్రెస్ వైపు ఉన్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిక స్థానాలు గెలుచుకుని రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమన్నారు.

# సిట్ బృందానికి పెన్‌డ్రైవ్ ఇచ్చిన టీడీపీ నేతలు

**విజయవాడ, ప్రజానావ:** ఏపీలో పోలింగ్ రోజు నుంచి జరుగుతున్న హింసపై సిట్ విచారణ జరుపుతోంది. విచారణ పూర్తి అయిన తర్వాత సిట్ బృందం నివేదిక ఇవ్వనుంది. దీనిపై సర్వత్రా ఉత్కంఠ కొనసాగుతోంది. ఇవాళ టీడీపీ నేతలు డీజీపీ కార్యాలయంలో సిట్ అధికారులను కలిశారు. అల్లర్లు, హింసకు సంబంధించిన వివరాలను ఓ పెన్‌డ్రైవ్‌లో ఉంచి సిట్ అధికారులకు అందించారు. ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా దర్యాప్తు జరపాలని టీడీపీ నేతలు సిట్ అధికారులను కోరారు. దీంతో.. ఈ పెన్‌డ్రైవ్‌లో ఏముందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అటు.. రాష్ట్రంలో అల్లర్లు జరిగిన ప్రాంతాల్లో సిట్ అధికారులు పర్యటించారు. గొడవలు జరిగిన ప్రదేశాలను పరిశీలించారు. అంతేకాదు.. ఈ అల్లర్లపై స్థానిక పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసులను పరిశీలించారు. నరసరావుపేటలో రెండో పట్టణ పోలీసుస్టేషన్‌లో సిట్ బృందం విచారణ చేపట్టింది. సీఐ భాస్కర్, రూరల్ సీఐ మల్లికార్జునరావు, ఎస్బీ సీఐ ప్రభాకరరావును వివరాలు అడిగి తెలుసుకున్నారు. టీడీపీ, వైసీపీ వర్గీయులు ఇచ్చిన ఫిర్యాదులపై సిట్ బృందం ఆరా తీసింది. ఎన్నికల రోజు మొత్తం నరసరావుపేట నియోజకవర్గంలో ఆరు ఘటనలు జరిగినట్లు పోలీసులు గుర్తించారు. ఎంపీ కృష్ణదేవరాయులు వాహనంపై దాడి, టీడీపీ అరవింద్ బాబు వాహనంపై దాడిని కీలకంగా పరిగణించారు. తర్వాత పమిడిపాడులో టీడీపీ, వైసీపీ వర్గాల మధ్య ఘర్షణతో పాటు.. నరసరావుపేటలో గోపిరెడ్డి నివాసంపై జరిగిన దాడిపై అందిన ఫిర్యాదులను కూడా పోలీసులు సిట్ బృందానికి అందించారు. దొండపాడులో ఇరువర్గాల మధ్య ఘర్షణ, అరవింద్ బాబు హాస్పిటల్‌పై వైసీపీ నేతలు దాడికి ప్రయత్నించిన వివరాలను కూడా సిట్ సేకరించింది.



# పెళ్లి ఇంట విషాదం

## రోడ్డు ప్రమాదంలో ఆరుగురు దుర్మరణం

**అనంతపురం, ప్రజానావ:** ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురంలో జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఆరుగురు వ్యక్తులు దుర్మరణం చెందారు. వివరాల్లోకి వెళ్లితే.. వారంలో పెళ్లి వేడుకలు జరగాల్సిన కుటుంబంలో మృత్యుఘోష వినిపించింది. వివాహ దుస్తుల కోసం వెళ్లి వస్తుండగా అనంతపురం (డీ) గుత్తిలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. లారీ ఢీకొట్టడంతో కారులోని కాబోయే పెళ్లి కొడుకు షేక్ సురోజ్(28)తో సహా ఆరుగురు దుర్మరణం పాలయ్యారు. నలుగురు స్పాట్లో చనిపోగా, ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఇద్దరు మరణించారు. వీరంతా అనంతపురానికి చెందినవారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.





# జక్కన్న మూవీ కోసం మళయాల నటుడు పృథ్వీరాజ్

## ఎక్స్‌లో వైరల్‌గా మారిన వార్త

మహేశ్‌బాబు హీరోగా దర్శకధీరుడు రాజమౌళి ఓ భారీ ప్రాజెక్ట్ రూపొందించనున్న విషయం తెలిసిందే. ఎంబి 29గా ఇది ప్రచారంలో ఉంది. దీనిపై వార్తలు సోషల్ మీడియాలో చక్కెర్లు కొట్టాయి. తాజాగా ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన ఓ ఆసక్తికరమైన వార్త ఎక్స్‌లో షేర్ అవుతోంది. దీంతో ఈ హ్యాష్ ట్యాగ్ మరోసారి ట్రెండింగ్‌లోకి వచ్చింది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనుల్లో ఉన్న ఈ చిత్రంలో మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ కీలకపాత్రలో కనిపించనున్నారట. ఈ విషయమై పృథ్వీరాజ్‌ను రాజమౌళి సంప్రదించారని.. ఆయన కూడా ఓకే చేసినట్లు వార్తలు వస్తున్నాయి. ఆయన ఇందులో విలన్‌గా కనిపించనున్నారట. దీనిపై అధికారిక ప్రకటన కోసం సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఒకవేళ ఇదే నిజమైతే మహేశ్-పృథ్వీలను ఒకే స్క్రీన్‌పై చూడొచ్చని అభిమానులు ఆశపడుతున్నారు. మలయాళంలో స్టార్‌గా ఎదిగిన పృథ్వీరాజ్ ఇటీవల 'సలార్'తో ప్రేక్షకులకు ఆకట్టుకున్నారు. ఇప్పుడీ చిత్రంతోనూ ఇక్కడ అభిమానులను సొంతం చేసుకోవచ్చని భావించినట్లు తెలుస్తోంది. మరోవైపు ఆయన్ని తీసుకోవడం వల్ల మలయాళంలోనూ సినిమాను ప్రమోట్ చేసుకోవచ్చని చిత్రబృందం ఆలోచించినట్లు టాక్. తాజాగా ఈ సినిమా కాస్టింగ్ డైరెక్టర్ విషయంలో రూమర్స్ రాగా టీమ్ వాటిని ఖండించింది. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన ఏ అప్‌డేట్ అయినా నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటిస్తుందని క్లారిటీ ఇచ్చింది. ఈ ప్రాజెక్ట్ గురించి రాజమౌళి ఇటీవల ఓ సందర్భంలో మాట్లాడుతూ.. నటీనటుల ఎంపిక ప్రక్రియ జరుగుతున్నట్లు చెప్పారు. త్వరలోనే సినిమా టైటిల్‌ను ప్రకటిస్తామన్నారు. ఈ సినిమాను 'మహారాజ్' అనే టైటిల్ పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇందులో మహేశ్‌కు సంబంధించిన ఎనిమిది లుక్స్‌ను జక్కన్న టీమ్ రెడీ చేసినట్లు టాక్.

# శరవేగంగా పుష్ప-2 షూటింగ్

## ఐటమ్ సాంగ్ కోసం జాన్వీని ఒప్పించే ప్రయత్నం


అనుకున్న తేదీ ఆగస్ట్ 15న ఎలాగైనా విడుదల చేయాలని 'పుష్ప 2' టీమ్ షూటింగ్ పూర్తి చేసేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నది. అందుకు తగ్గట్టే రాత్రింబవళ్లు పని చేస్తున్నారు. అయితే ఐటమ్ సాంగ్ కోసం ఇంతవరకూ ఎవరినీ ఖరారు చేయలేదని తెలుస్తోంది. చివరకు జాన్వీ కపూర్‌ను ఒప్పించేలా డైరెక్టర్ సుకుమార్ ఉన్నట్లు టాక్. ఈ సినిమా కోసం మలేషియాలో కీలకమైన సన్నివేశాల్ని తెరకెక్కించాలనుకొన్నారు. అయితే ఇప్పుడు అంత టైమ్ లేదు. అందుకే హైదరాబాద్ లోని రామోజీ ఫిల్మ్ సిటీనే మలేషియాగా మారుస్తున్నారు. అక్కడ ఈ సినిమా కోసం ఓ భారీ సెట్ తీర్చిదిద్దారు. అక్కడే మలేషియాలో తెరకెక్కించాల్సిన సీన్స్ షూట్ చేస్తున్నారు. 'పుష్ప 2' షూటింగ్ ఎంత వేగంగా జరుగుతున్నా టీమ్‌ని రెండు విషయాలు ఇబ్బంది పెడుతున్నాయని తెలుస్తోంది. ఒకటి.. ఫహద్ ఫాజిల్ ఈ సినిమాకు డేట్లు కేటాయించడం లేదు. ఈ సినిమాలో ఫహద్ కీలక ప్రాత పోషిస్తున్న సంగతి తెలిసిందే. తనపై ఇప్పటికే కొంతమేర షూటింగ్ చేశారు. అయితే మరో 15 రోజుల కాల్షీట్లు అవసరం అయ్యాయి. కానీ ఫహద్‌కు ఉన్న బిజీ కారణంగా డేట్లు కేటాయించడం లేదు. మరోవైపు ఐటెమ్ సాంగ్ చేసే హీరోయిన్ సమస్య కూడా వెంటాడుతోంది. ఐటెమ్ గాళ్‌గా ఎవరిని తీసుకోవాలన్న విషయంలో ఇంకా ఓ క్లారిటీకి రాలేదని తెలుస్తోంది. చాలామంది అగ్ర కథానాయికల పేర్లు పరిశీలించారు. కానీ ఏదీ ఇంకా ఫైనల్ కాలేదు. ఎవరూ దొరకని పక్షంలో ఈ పాటని జాన్వీకపూర్‌తో చేయాలని భావిస్తున్నారట. ఈ విషయంలో ఈ వారంలో ఓ స్పష్టత వస్తుందని చెబుతున్నారు. ఇటీవల ' 2' నుంచి టైటిల్ సాంగ్ విడుదలైంది. మరో పాటను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. అల్లు అర్జున్ సరసన రష్మిక మందన్న కథానాయికగా నటిస్తున్నారు. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.





# హీరామండి మరువలేని అనుభవం

## మనీషా కోయిరాలతో నటించడం అదృష్టం: సోనాక్షి




ప్రస్తుతం 'హీరామండి'కు సంబంధించిన వార్తలే కనిపిస్తున్నాయి. ఇటీవల విడుదలైన ఈ సిరీస్ ప్రశంసలు అందుకుంటోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సోనాక్షి సిన్హా తన సహనటి మనీషా కొయిరాలకు క్షమాపణలు చెప్పినట్లు వెల్లడించారు. 'నాకు మనీషా అంటే ఎంతో ఇష్టం. 'హీరామండి: ది డైమండ్ బజార్' వెబ్‌సిరీస్ మొత్తం చూసిన తర్వాత ఆమెకు క్షమాపణలు చెప్పాను. కొన్ని సన్నివేశాల్లో భాగంగా ఆమెతో దురుసుగా ప్రవర్తించాను. సిరీస్ చూశాక నేను వాటిని ఎలా చేయగలిగాను అనిపించింది. అందుకే సారీ చెప్పాను. ఆమె గొప్ప నటి. తన సహనటులను ఎంతో ప్రోత్సహిస్తారు. షూటింగ్ మొత్తం సరదాగా గడిపాం. అంత గొప్ప నటితో కలిసి పనిచేసే అవకాశం రావడం నా అదృష్టం. మళ్లీ ఆమెతో నటించే రోజు కోసం ఎదురుచూస్తున్నా' అన్నారు. ఇక సంజయ్ లీలా భన్సాలీ గురించి మాట్లాడుతూ.. 'ఆయన దర్శకత్వంలో నటిస్తే కష్టపడాల్సిన అవసరం లేదు. సీన్‌కు ముందే అన్ని విషయాలు చర్చిస్తారు. భన్సాలీ నన్ను మెచ్చుకోవడం ఎప్పటికీ మర్చిపోలేను. ఇంత గొప్ప పాత్రను ఇచ్చినందుకు ఎప్పటికీ కృతజ్ఞతతో ఉంటాను' అని చెప్పారు. 'హీరామండి'లో సోనాక్షీ ద్విపాత్రాభినయం చేసిన సంగతి తెలిసిందే. ఇందులో ఆమె నెగెటివ్ ఛాయలున్న పాత్రల్లో కనిపించారు. వేశ్యల జీవితాల ఆధారంగా ప్రముఖ దర్శకుడు సంజయ్‌లీలా భన్సాలీ రూపొందించిన ఈ సిరీస్‌లో మనీషా కొయిరాలా, అదితిరావు హైదరి, రిచా చద్దా, షర్మిన్ సెగల్, సంజీదా షేక్ ఇతర కీలకపాత్రలు పోషించారు. దీనిపై బాలీవుడ్‌స్టార్స్ ప్రశంసలు కురిపిస్తున్నారు.

# సూర్యకు జోడీగా బుట్టబొమ్మ

సూర్య కథానాయకుడిగా కార్తీక్ సుబ్బరాజు దర్శకత్వంలో ఓ చిత్రం రూపొందుతోన్న సంగతి తెలిసిందే. 2డి ఎంటర్‌టైన్‌మెంట్స్, స్టోన్ బెంచ్ ఫిల్మ్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈ సినిమా జూన్ తొలి వారం నుంచి అండమాన్ దీవుల్లో చిత్రీకరణ ప్రారంభించుకోనుంది. ఈ నేపథ్యంలోనే మిగిలిన ప్రధాన తారాగణాన్ని ఖరారు చేసే పనిలో పడింది చిత్ర బృందం. ఇందులో భాగంగా సూర్యకు జోడీగా పూజా హెగ్డేను ఖరారు చేసినట్లు సమాచారం. ఇప్పటికే ఈ విషయంపై ఆమెతో సంప్రదింపులు పూర్తయినట్లు తెలిసింది. ప్రేమ, వినోదం, యాక్షన్ అంశాలతో నిండిన ఆసక్తికర కథాంశంతో ఈ చిత్రం రూపొందనుంది. తొలి షెడ్యూల్ దాదాపు 40రోజులకు పైగా సాగనున్నట్లు తెలుస్తోంది. దీంట్లో మలయాళ నటుడు జోజు జార్జ్ ముఖ్య పాత్రలో కనిపించనున్నారు. సంతోష్ నారాయణన్ సంగీత దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు.

# ఉచిత పథకాలపై పునరాలోచన చేయాలి

## ఉపాధిని నిర్మాణాత్మక రంగానికి జోడించాలి
## జీఎస్టీ స్లాబులపై పునరాలోచన చేయాలి



**న్యూఢిల్లీ, మే 18 :** వివిధ ఉచిత పథకాలను పునరాలోచన చేయాలి. ఉపాధి హామీ వల్ల వేలకోట్లు దుర్వినియోగం అవుతున్నాయి. వాటి కారణంగా గ్రామాల్లో ఆర్థిక వ్యవస్థ చితికి పోయింది. పనిచేయకున్నా కూలి వస్తోందన్న ధీమాతో ఇతరత్రా కూలీలకు వెళ్లడం లేదు. దీనిని నిర్మాణాత్మక పనులకు అనుసంధానం చేయడం ద్వారా ఆస్తులను సృష్టించే పథరకంగా మార్చాలి. విద్య,వైద్య రంగాలు, కమ్యూనికేషన్, రోడ్లు రవాణా రంగం అభివృద్ధి చేసి, ప్రజలు స్వయం సమృద్ధి సాగించేలా పాలన సాగించాలన్న ఆలోచన చేయడం లేదు. వనరులను ఉపయోగించి దేశాన్ని ఆర్థికంగా బలోపతేం చేయాలన్న సంకల్పం కానరావడం లేదు. రాష్ట్రాలు కూడా ప్రజాకర్షక పథకాలతో డబ్బుల పందేరం చేయడం ద్వారా..ప్రజలు చెమటోడ్చి పన్నుల రూపంలో కట్టిన డబ్బులు వృధా అవుతున్నాయి. ఇలాంటి దుబారా పథకాలపై కేంద్రం అజమాయిషీలో నియంత్రణ ఉండాలి. పండగలు, పబ్బాలు, కులాలు,మతాల పేరుతో డబ్బులను విచ్చలవిడిగా ఖర్చు చేయకుండా, కేవలం అభివృద్ధి పథకాలకు మాత్రమే ఖర్చు చేయగలగాలి. జీఎస్టీ ఆమోదించినప్పుడే వ్యక్తం అయిన అభ్యంతరాలను గమనించి పెద్దమొత్తంలో పన్నుల విధింపును భారంగా గుర్తించి ఆలోచన చేసివుంటే బాగుండేది. తొలుత వసూళ్లకు అలవాటు పడి ,ఇప్పుడు జీఎస్టీ తగ్గింపు వల్ల నష్టం వస్తోందని ప్రకటించడం కేవలం వ్యాపారధోరణి తప్ప మరోటి కాదు. ఇలాంటి నిర్ణయాలు తీసుకునేముందు నిపుణులతో చర్చించాలి. ఇలా చెబుతూ పోతే జీఎస్టీ ధరాఘాతాలపై పుస్తకాలే రాయొచ్చు. అయితే జీఎస్టీ అమలు కోసం తొందరపాటు ప్రదర్శించిన సమయంలోనే దీనిపై సవాలక్ష అనుమానాలు, అభ్యంతరాలు ఉన్నాయని విపక్షాలు గగ్గోలు పెడుతున్నా, వ్యాపారులు ఆందోళన చేస్తున్నా తాను పట్టిన కుందేటికి మూడే కాళ్లు అన్నచందంగా మోడీ సర్కార్ దూకుడుగా అమలు చేసింది. అనేక అంశాలపై ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు కూడా అభ్యంతరాలు వ్యక్తం చేసినా అవి చెల్లుబాటు కాలేదు. జీఎస్టీకి అమలుకు కేంద్రం వ్యవహరిస్తున్న తీరే తమను ఆందోళనకు గురిచేస్తోందని పలు రాష్ట్రాలు చెప్పినా ఫలితం లేకుండా పోయింది. కేవలం వ్యాపార ధోరణితో తీసుకున్న నిర్ణయం తప్ప పాలనా సంస్కరణ అనడానికి లేకుండా చేశారు. నేటికీ వ్యాపారుల్లో ముఖ్యంగా చిన్న, మధ్య తరహా వర్తకులు ఆందోళన చెందుతున్నా పట్టించుకోవడం లేదు. చివరకు చేనేత లాంటి రంగాలపైనా జీఎస్టీ వేయడం దారుణం కాక మరోటి కాదు. నోట్లరద్దు సమయంలో వ్యవహరించిన తొందరపాటునే ఇక్కడా ప్రదర్శిస్తున్నారు. దుష్పరిణామాలు వస్తున్నా సరిదిద్దుకోవడం లేదు. జీఎస్టిపై చిన్న, మధ్యతరగతి వ్యాపారులు ఆందోళనతో ఉన్నారు. అభ్యంతరాలకు అవకాశం ఇవ్వకుండా ఒకే దేశం ఒకే పన్ను విధానం అంటూ అమలులోకి తీసుకుని వచ్చాక గానీ ప్రజలకు జీఎస్టీ అంటే ఏమిటో తెలిసింది. ఏకీకృత పన్ను విధానం అమల్లోకి వచ్చిందే తప్ప ఆర్థిక సంస్కరణలు అనడానికి వీల్లేకుండా చేసింది. ఇలాంటి పాలకులు చేస్తున్న విన్యాసాలకు ప్రజలు బలవుతున్నారు. కరోనా తరవాత ప్రజలు ఆర్థికంగా కుంగిపోయారు. చేయడానికి పనులు లేక బతుకీడుస్తున్నారు. చాయ్ అమ్మిన వారికి సామాన్యుల కష్టాలు తెలుస్తాయని అంటారు. కానీ డబ్బున్న వాడికి ఊడిగం ఎలా చేయాలో మన నేతలు చేసి చూపిస్తున్నారు. ఇప్పటికైనా మోడీ మళ్లీ అధికారంలోకి వస్తే ఆయా రంగాలపై సమీక్షించుకోవాల్సి ఉంటుంది.



# గృహనిర్మాణ రంగానికి గడ్డుకాలం

## ప్రభుత్వం తీరుతో కోలుకోని నిర్మాణరంగం
## సామాన్యులకు దూరంగా ప్రభుత్వ నిర్ణయాలు

**న్యూఢిల్లీ, మే 18 :** కేంద్రం జీఎస్టీపై తీసుకుంటున్న కఠిన చర్యల కారణంగా నిర్మాణ రంగం పూర్తిగా సంక్షోభంలో పడింది. సామాన్యులు అసలు ఇల్లు కొనాలన్న ఆలోచనలో లేరు. ప్రభుత్వాలు కట్టించే ఇంటి కోసం ఎదురు చూస్తున్నారు. తెలంగాణలో కెసిఆర్ హయాంలో డబుల్ ఇళ్లకు డిమాండ్ పెరిగింది. నిర్మాణరంగానికి అత్యంత కీలకమైన సిమెంటు, స్టీల్, పెయింట్లను మాత్రం విలాస వస్తువుల జాబితాలో ఉంచడం వల్ల నిర్మాణ రంగం కుదేలయ్యింది. సామాన్యులు ఇంటిని కట్టుకునే అవకాశం లేకుండా చేశారు. అలాగే ఇప్పుడు తెలంగాణలో భూములు ధరలు పెంచడం, రిజిస్ట్రేషన్ ఛార్జీల పెంపు కూడా మరింత భారం కాబోతున్నది. ధరాఘాతం కారణంగా కొనుగోలు శక్తి నశించింది. అందువల్ల పేదలు తమకు కూడా ఓ ఇల్లు కావాలసి సర్కార్ వైపు చూస్తున్నారు. ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్లకోసం ఆశపడుతున్నారు. సొంత జాగా ఉన్న వారికి ఐదులక్షల సాయం ప్రకటించిన సిఎం రేవంత్ రెడ్డి దానిని పెంచుతారేమో అన్న ఆశలో ప్రజలు ఉన్నారు. ఎపిలోనూ జగనన్న కాలనీలతో హడావిడి జరిగింది. గృహనిర్మాణ రంగానికి పెద్ద ఎత్తున ప్రాధాన్యం ఇస్తే తప్ప సామాన్యుల ఇంటికల నెరవేరదని ప్రభుత్వాలు గుర్తించడం లేదు. సిమెంట్, స్టీలు, గృహసంబంధ వస్తువులపై జీఎస్టీ 18 శాతం జీఎస్టీ కారణంగా వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయి. హైదరాబాద్ లాంటి నగరంలో కోటి లేనిదే ఓ డబుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్ రావడం లేదు. పేదలు, మధ్యతరగతి వారికి గృహ నిర్మాణం భారం అయ్యిందన్న ఆందోళనలను జీఎస్టీ మండలి పక్కన పెట్టింది. పన్ను అధికమయితే నల్లబజారు బెడద కూడా పెరుగుతుందని వస్తున్న ఆందోళనలను పట్టించుకోవడం లేదు. భవన నిర్మాణ రంగ వస్తువులపై తలకు మించిన పన్ను వేయడం వల్ల దాని భారం నేరుగా ప్రజలపై పడుతుంది. ఇల్లు కొనుక్కోవాలన్న తపనలో ఉన్న వారికి మరింత భారం అవుతోంది. పన్ను చెల్లింపు విధానాన్ని మరింత సరళతరం చేయాలని, జీఎస్టీ నెట్‌వర్క్‌లో ఉన్న ఇబ్బందులు తొలగించాలని కోరుతున్నా పట్టించుకోకుండా పెడ ధోరణిలోనే ముందుకు సాగడం కారణంగా విపరీత పరిణామాలు చోటుచేసుకోనున్నాయి. పెట్రోలు, డీజిల్, సహజవాయువు, విమాన ఇంధనం, ముడి చమురును కూడా జీఎస్టీ పరిధిలోకి తీసుకురావాలని ప్రజలతో పాటు పార్టీలు కూడా కోరుతున్నారు. పెట్రోలియం ఉత్పత్తులను, ఆల్కహాల్‌ను జీఎస్టీ పరిధిలోకి తీసుకుని రావాలని ఎప్పటి నుంచో కోరుతున్నారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ప్రత్యేక విధానం ఉండాలని అభిప్రాయడుతున్నారు. ప్రస్తుతం ప్రతి నెలా మూడు రకాల రిటర్నులు సమర్పించే బదులు, మూడు నెలలకు ఒకసారి సమర్పిస్తే బాగుంటుందని పలువురు అభిప్రాయపడ్డారు. అయితే గృహనిర్మాణం పై పన్నులు తగ్గించకపోవడం సరికాదు. దీనిపై తక్షణం పునరాలోచన చేయాలి. దీనిపై ఆదాయాన్ని ఆశించడంతో గృహనిర్మాణ రంగం కుదేలు అవుతోంది. ఇకపోతే చిన్న, మధ్య తరహా పరిశ్రమలపై భారం మోపకూడదని, అసంఘటిత రంగాన్ని తొక్కిపెట్టకూడదని పలువురు పేర్కొంటున్నారు. నిర్మాణరంగంతో పాటు, అనుబంధ రంగాల్లో 5శాతం పన్ను మాత్రమే ఉంటే సామాన్యులకు మేలుకలుగుతుందని అభిప్రాయం వ్యక్తం అవుతోంది. అయితే ఇప్పటికైనా ఇలాంటి వస్తువులపై పన్ను భారం తగ్గించకుంటే దేశంలో గృహనిర్మాణ రంగం కేవలం పెద్దలకు మాత్రమే ప్రత్యేకమని చెప్పుకోవాల్సి వస్తుంది. జీఎస్టీ మండలి చేసిన సిఫార్సులు మన పౌరులకు మరింత మేలు చేస్తాయన్న వాదనను నుంచి కేంద్రం బయట పడాలి. జీఎస్టీని బలోపేతం చేస్తాయి. కేంద్రం అహంకారాన్ని విడిచిపెట్టి తప్పు దిద్దుకోవాలని, దేశ ప్రజలు చెబుతున్న విషయాన్ని వినాలి. ప్రభుత్వం చిన్న మధ్య తరహా వ్యాపారాల వెన్ను విరిచిందని, లక్షలాది ఉద్యోగాలను పోగొట్టిందని తాజా గణాంకాలు చెబుతున్నాయి. జీఎస్టీ ఓ రకంగా ప్రజల నిత్య జీవితాల్లో చీకట్లు నింపుతోందని ఎంత తొందరగా గుర్తిస్తే అంతమంచిది.

# మేడిగడ్డ రిపేర్లలో ఆలస్యంగా నిర్ణయం

## వర్షాకాలం ముంచుకొస్తున్న వేళ సమయం వృథా

**హైదరాబాద్, ప్రజానావ:** ఎన్నికలతో పాటు, కొంత ఉదాసీనత కారణంగా మేడిగడ్డ వద్ద రోణ చర్యలకు ఆలస్యంగా అయినా నిర్ణయం తీసుకున్నారు. ఈయేడు త్వరగా రుతుపవనాలు వస్తాయని అంటున్నారు. మరో పక్షం రోజులే ఇందుకు గడువు ఉంది. వర్షాలకు ముందే మరమ్మత్తులు చేస్తేనే నీటిని ఎత్తి పోయడానికి అవకాశం ఉంటుంది. ఈ పదిహేను రోజుల్లో ఇది పూర్తవుతుందా అన్నదే అనుమానం. వర్షాకాలంలో మేడిగడ్డ బరాజ్ వద్ద చేపట్టాల్సిన రక్షణచర్యలపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్‌ఏ) నిపుణుల కమిటీ చేసిన మధ్యంతర సిఫారసులకు సంబంధించిన పనులను ఎల్‌అండ్‌టీ సంస్థ ప్రారంభించింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల రక్షణకు చేపట్టాల్సిన సత్వర పనులపై ఇరిగేషన్‌శాఖ ప్రత్యేక నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు తాజాగా ఈఎన్సీ జనరల్, ఈఎన్సీ (ఓఅండ్‌ఎం), సీఈ (సీడీవో), రామగుండం సీఈతో కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణకు జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో ఏర్పాటయిన జ్యుడీషియరీ కమిషన్‌కు ఇప్పటివరకు 3 ఫిర్యాదులు మాత్రమే అందాయి. ప్రాజెక్టుపై సలహాలు, సూచనలు, ఫిర్యాదులను స్వీకరించేందుకు కమిషన్ ప్రత్యేకంగా బాక్సులను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ నెల 31 వరకు ఈ ప్రక్రియ కొనసాగనుంది. ఫిర్యాదులు చేసేవారెవరైనా సరే సాక్ష్యాలతో అఫిడవిట్‌ను దాఖలు చేయాల్సి ఉంటుందని కమిషన్ స్పష్టం చేసింది. దీంతో ఫిర్యాదులు ఎక్కువగా రాలేదని తెలిసింది. కాగా కమిషన్ చైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ జూన్ 6న రాష్ట్రానికి రానున్నారని సమాచారం. ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ పనులను గడువులోగా పూర్తిచేయాలని సంబంధిత అధికారులు, ఏజెన్సీ ప్రతినిధులకు రాష్ట్ర సాగునీటి పారుదలశాఖ కార్యదర్శి రాహుల్‌బొజ్జా ఆదేశాలు జారీ చేశారు. పనుల నిర్వహణలో ఎదురయ్యే సాంకేతిక సవాళ్లపై ఇప్పటికే ప్రత్యేకంగా కమిటీని వేయగా నివేదికను సైతం



సమర్పించింది. ఈ నేపథ్యంలో మరోసారి ఎస్‌ఎల్‌బీసీ పనుల ప్రారంభంపై ఇరిగేషన్ సెక్రటరీ శుక్రవారం నిర్మాణ ఏజెన్సీలు, ఇంజినీర్ అధికారులతో చర్చించారు. బరాజ్‌లోని బ్లాక్-7లో 8 గేట్లను ఎత్తివేసేందుకు చర్యలు చేపట్టింది. వరద ప్రవాహాలకు అడ్డంకులు లేకుండా చూడాలని, అందుకు గేట్లను పూర్తిగా తెరచి ఉంచాలని, ఆటంకంగా మారిన ఇసుకమేటలు, రాళ్లను తొలగించాలని ఎన్‌డీఎస్‌ఏ కమిటీ సూచించించింది. అందుకు సంబంధించిన పనులను చేట్టాలని బరాజ్ నిర్మాణ ఏజెన్సీకి ఇరిగేషన్‌శాఖ ఇటీవలనే ఆదేశాలను జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఏజెన్సీ మొత్తం 8 గేట్లలో ఇప్పటికే ఒక గేటును ఎత్తి పెట్టింది. మరో 2 మినహా మిగతా గేట్లను సైతం సాంకేతిక ఇబ్బందులు లేకుండానే ఎత్తే అవకాశముందని ఎల్‌అండ్‌టీ అధికారులు వెల్లడిస్తున్నారు. పగుళ్లు ఏర్పడిన 20వ పిల్లర్, దానిపక్కన ఉన్న పిల్లర్ గేట్లను ఎత్తడంలోనే జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉందని అభిప్రాయపడుతున్నది. బరాజ్‌కు దిగువన, ఎగువన పేరుకుపోయిన ఇసుక మేటలను తొలగిస్తున్నది. రాఫ్ట్ కింద ఉన్న రంధ్రాలను ఇసుక, సిమెంట్‌తో గ్రౌటింగ్ చేసేందుకు, షీట్ పైల్స్‌ను వేసేందుకు సైతం సంసిద్ధమైంది.



# అకాల వర్షాలతో చల్లబడ్డ వాతావరణం

## సూర్యతాపం నుంచి ప్రజలకు ఉపశమనం

**హైదరాబాద్/విజయవాడ, ప్రజానావ:** తెలుగు రాష్ట్రాల్లో సూర్యతాపం తగ్గింది. అడపాదడపా అకాల వర్షాలతో వాతావరణంలో మార్పులు చోటుచేసుకున్నాయి. వారం రోజుల వరకు ఉక్కపోతతో చంపేసిన వాతావరణం ఇప్పుడు కాస్త శాంతించింది. మూడు రోజుల నుంచి సాయంత్రం వేళలలో ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు పడుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో ఉక్కపోత ఉన్నప్పటికీ గతంలో ఉన్న వేడి మాత్రం లేదు. ఐఎండీ సూచినల ప్రకారం మరో నాలుగు రోజుల పాటు ఇదే వాతావరణం ఉంటుంది. రాయలసీమకు ఆనుకొని ఉత్తర తమిళనాడు మీదుగా ఆవర్తనం ఏర్పడింది. దీని కారణంగా ఛత్తీస్‌గడ్ నుంచి ద్రోణి విస్తరించి ఉంది. దీని కారణంగా వర్షాలు పడే ఛాన్స్ ఉంది. నాలుగు రోజుల పాటు వర్షాలు పడొచ్చిన వాతావరణ శాఖ తెలిపింది.వర్షాలు కురిసే అవకాశం ఉన్న ప్రాంతాలు: తూర్పుగోదావరి, పార్వతీపురం, పశ్చమగోదావరి, కోనసీమ, బాపట్ల, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, తిరుపతి, చిత్తూరు, వైఎస్ఆర్ కడప, అన్నమయ్య, శ్రీసత్యసాయి జిల్లా, అనంతపురం, నంద్యాల కర్నూలు, నెల్లూరు, ప్రకాశం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో వర్షాలు పడతాయి. ఉరుములు మెరుపులు, పిడుగులతో కూడిన వర్షాలు పడతాయి. గురు, శుక్రవారం కూడా బాపట్ల, గుంటూరు, కృష్ణా, ప్రకాశం, సత్యసాయి, నంద్యాల, అన్నమయ్య, చిత్తూరు, ప్రకాశం జిల్లాల్లో 131 సెంటీమిటర్ల నుంచి 43 సెంటీమీటర్ల వరకు వర్షపాతం నమోదు అయింది. యరో రెండు రోజుల పాటు వర్షాలు ఉంటాయని వాతావరణ శాఖ చెబుతోంది. తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని వెల్లడించింది. మధ్యప్రదేశ్‌కు ఆనుకొని ఉన్న సైక్లోనిక్ సర్క్యులేషన్, చత్తీస్‌గఢ్, తమిళాడు మధ్య ఉన్న మరో ఆవర్తనం కారణంగా తెలంగాణలో వాతావరణం చల్లబడింది. కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు మరికొన్ని ప్రాంతాల్లో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. ఎల్లో అలర్ట్ జారీ చేసిన జిల్లాలు:- గద్వాల్ జిల్లా, ములుగు, భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్, ఖమ్మం, నల్గొండ, సూర్యపేట, జనగామ, భువనగిరి, రంగారెడ్డి, నాగర్ కర్నూల్, వనపర్తి శుక్రవారం వర్షాలు కురిసిన ప్రాంతాలు: నాగర్‌కర్నూలు, జయశంకర్, సిద్దిపేట, ఆసిఫాబాద్, గద్వాల్, కరీంనగర్, భూపాలపల్లి, హనుమకొండలో జోరు వానలు కురిశాయి. రాష్ట్రవ్యాప్తంగా 1.71 సెంటీమీటర్ల వర్షపాతం పడినట్టు వాతావరణ శాఖ వెల్లడించింది. రెండు రోజులుగా వర్షాలు కురుస్తుండటంతో తెలంగాణ వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు భారీగా పడిపోయాయి. ఆదిలాబాద్ జిల్లాలో గరిష్ట ఉష్ణోగ్రత 37.8 డిగ్రీలు నమోదు అవ్వగా... కనిష్ట ఉష్ణగ్రత మెదక్‌లో 21.3 డిగ్రీలు రిజిస్టర్ అయింది. ఇదే వాతావరణం మరో రెండు మూడు రోజులు ఉంటుందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.

# కావేరీ జలాలపై పట్టింపు లేని స్టాలిన్

## బీజేపీ ఎంపీ అభ్యర్థి తమిళిసై విమర్శలు



**చెన్నై, మే 18 :** రాష్ట్రంలో దశాబ్దాలుగా డీఎంకేకు వంతపాడుతుంటే కాంగ్రె స్ ఎలా అభివృద్ధి చెందగలదని, తెలంగాణా మాజీ గవర్నర్, సౌత్ చెన్నై లోక్‌సభ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి డాక్టర్ తమిళిసై సౌందర రాజన్ ప్రశ్నించారు. ఏ పార్టీ అయి నా స్వశక్తితో ఎదగాలని, ఇతర పార్టీల దయాదాక్షిణ్యాల పై ఎదగ కూడదని హితవు పలికారు. శనివారం ఆమె వేలూరు జిల్లా స్వర్ణాలయ సందర్శనకు వచ్చిన సందర్భంగా మీడియాతో మాట్లాడారు. కావేరి డెల్టా జిల్లాలకు 2.5 టీఎంసీల కావేరి జలాలు విడుదల చేయాలని కావేరి నిర్వాహక మండలి కర్ణాటక ప్రభుత్వానికి ఆదేశాలిచ్చినా ఆ రాష్ట్రం లోని కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, ఇండియా కూటమిలోనే డీఎంకే, కాంగ్రె స్ పార్టీలున్నాయని, అలాంటప్పుడు కర్ణాటక లోని కాంగ్రెస్ ప్రభుత్వంపై ముఖ్యమంత్రి స్టాలిన్ కావేరి జలాల కోసం ఎందుకు ఒత్తిడి చేయలేకపోతున్నారో తనకు అర్థం కావడం లేదని తమిళిసై అన్నారు. రాష్ట్రంలో గంజాయి, మాదక ద్రవ్యాల వ్యాపారాలు జోరుగా జరుగుతున్నా డీఎంకే ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని ఆమె ఆరోపించారు.


## దశదినకర్మ




స్వస్తశ్రీ క్రోధి నామ సంవత్సరం వైశాఖ శుద్ధ పాడ్యమి బుధవారం
తేది: 08-05-2024 రోజున సా॥4-30 నిమిషాలకు మా పెద్దక్కయ్య
కీ.శే. శ్రీమతి గుండర్స్ శారద దేవి
పరమపదించారు.
తేదీ: 19-05-2024 రోజున దశదినకర్మ జరుపబడును.
కావున తామందరూ విచ్చేసి వారి ఆత్మకు శాంతి చేకూర్చగలరని ప్రార్థన

కార్యస్థలం:
వేములవాడ
832 802 88 90
944 072 03 99
955 088 57 73

ఇట్లు
శ్రీవత్సలా కిషోర వొజ్జల
వేములవాడ
రాజన్న సిరిసిల్ల జిల్లా



# ప్లేఆఫ్స్‌కు ఆర్సీబీ



- తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో అద్భుత విజయం
- ఓటమితో టోర్నీ నుంచి నిష్క్రమించిన చెన్నై

**బెంగళూరు:** ఐపీఎల్ 2024 సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించింది. టోర్నీలో నిలవాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో ఆర్సీబీ సంచలన విజయాన్నందుకుంది. చెన్నై సూపర్ కింగ్స్‌తో బెంగళూరు వేదికగా శనివారం ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన ఆర్సీబీ 27 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ విజయంతో పాటు మెరుగైన రన్‌రేట్ సాధించి ప్లే ఆఫ్స్ బెర్త్‌ను దక్కించుకుంది. మరోవైపు సమష్టి వైఫల్యంతో సీఎస్‌కే టోర్నీ నుంచి నిష్క్రమించింది. శివమ్ దూబె వైఫల్యం ఆ జట్టు కొంపముంచింది.

### చెలరేగిన కేజీఎఫ్..

ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 218 పరుగులు చేసింది. విరాట్ కోహ్లీ(29 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్స్‌లతో 47), గ్లేన్ మ్యాక్స్‌వెల్(5 బంతుల్లో 2 ఫోర్లు, సిక్స్‌తో 16), ఫాఫ్ డుప్లెసిస్(39 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్స్‌లతో 54) విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగారు. రజత్ పటీదార్(23 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్స్‌లతో 41), కామెరూన్ గ్రీన్(17 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్స్‌లతో 38 నాటౌట్) కీలక ఇన్నింగ్స్ ఆడారు. చెన్నై బౌలర్లలో శార్దూల్ ఠాకూర్ రెండు వికెట్లు తీయగా.. మిచెల్ సాంట్నర్, తుషారా దేశ్‌పాండే తలో వికెట్ పడగొట్టారు. అనంతరం లక్ష్యచేధనకు దిగిన సీఎస్‌కే నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 191 పరుగులు చేసింది. రచిన్ రవీంద్ర(37 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్స్‌లతో 61), రవీంద్ర జడేజా(22 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్స్‌లతో 42 నాటౌట్), ఎంఎస్ ధోనీ(13 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 25) రాణించినా ఫలితం లేకపోయింది. ఆర్సీబీ బౌలర్లలో యశ్ దయాల్(2/42) రెండు వికెట్లు తీయగా.. గ్లేన్ మ్యాక్స్‌వెల్, మహమ్మద్ సిరాజ్, లాకీ ఫెర్గూసన్, కామెరూన్ గ్రీన్ తలో వికెట్ పడగొట్టారు.

### తొలి బంతికే వికెట్..

218 పరుగుల భారీ లక్ష్యచేధనకు దిగిన సీఎస్‌కేకు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. గ్లేన్ మ్యాక్స్‌వెల్ వేసిన తొలి బంతికే రుతురాజ్ గైక్వాడ్(0) క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. ఆ వెంటనే క్రీజులోకి వచ్చిన డారిల్ మిచెల్(4)ను యశ్ దయాల్ పెవిలియన్ చేర్చడంతో సీఎస్‌కే 19 పరుగులకే 2 వికెట్లు కోల్పోయింది. ఈ పరిస్థితుల్లో క్రీజులోకి వచ్చిన అజింక్యా రహానే, రచిన్ రవీంద్ర బాధ్యతాయుతంగా బ్యాటింగ్ చేశారు. ఆర్సీబీ స్పిన్నర్లను ఆచితూచి ఆడిన ఈ జోడీ.. పేసర్లపై ఎదురుదాడికి దిగారు. దాంతో పవర్ ప్లేలో సీఎస్‌కే 2 వికెట్ల నష్టానికి 58 పరుగులు చేసింది. హాఫ్ సెంచరీ దిశగా సాగిన రహానే (33)ను లాకీ ఫెర్గూసన్ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. దాంతో రెండో వికెట్‌కు నమోదైన 66 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది.

### మలుపు తిప్పిన రచిన్ రనౌట్..

క్రీజులోకి శివమ్ దూబే రాగా.. దూకుడుగా ఆడిన రచిన్ రవీంద్ర 31 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అయితే గ్లేన్ మ్యాక్స్‌వెల్ వేసిన 13వ ఓవర్‌లో శివమ్ దూబె ఇచ్చిన సునాయస క్యాచ్‌ను సిరాజ్ నేలపాలు చేశాడు. కానీ అదే ఓవర్‌లో శివమ్ దూబేతో సమన్వయ లోపంతో రచిన్ రవీంద్ర రనౌట్‌గా వెనుదిరిగాడు. ఈ వికెట్ మ్యాచ్‌కు టర్నింగ్ పాయింట్‌గా నిలిచింది. కామెరూన్ గ్రీన్ వేసిన మరుసటి ఓవర్‌లో శివమ్ దూబె(7) భారీ షాట్ ఆడే ప్రయత్నంలో క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. సిరాజ్ బౌలింగ్‌లో ఫాఫ్ డుప్లెసిస్ కళ్లు చెదిరే క్యాచ్‌కు మిచెల్ సాంట్నర్(3) ఔటయ్యాడు. దాంతో మ్యాచ్‌పై ఆర్సీబీ పట్టు బిగించింది. క్రీజులోకి ధోనీ రాగా.. జడేజా భారీ సిక్సర్లతో బయటపెట్టాడు. యశ్ దయాల్ వేసిన 17వ ఓవర్‌లో 13 పరుగులు చేసిన ఈ జోడీ.. సిరాజ్ వేసిన 18వ ఓవర్‌లో 15 పరుగులు పిండుకుంది. దాంతో మ్యాచ్ ఉత్కంఠగా మారింది.

### యశ్ దయాల్ సంచలనం..

సీఎస్‌కే ప్లే ఆఫ్స్ చేరాలంటే.. 12 బంతుల్లో 35 పరుగులు అవసరమయ్యాయి. ఫెర్గూసన్ వేసిన 19వ ఓవర్‌లో జడేజా 6, 4 బాదగా.. ధోనీ బౌండరీ బాదడంతో 18 పరుగులు వచ్చాయి. దాంతో ఆఖరి ఓవర్‌లో సీఎస్‌కేకు 17 పరుగులు అవసరమయ్యాయి. యశ్ దయాల్ వేసిన ఆఖరి ఓవర్ తొలి బంతికి ధోనీ సిక్సర్ బాది మరుసటి బంతికి ఔటయ్యాడు. తర్వాతి రెండు బంతుల్లో యశ్ దయాల్ సింగిల్ మాత్రమే ఇవ్వడంతో.. చివరి 2 బంతులకు 10 పరుగులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే యశ్ దయాల్ చివరి రెండు బాల్స్ డాట్ చేయడంతో ఆర్సీబీ విజయంతో పాటు ప్లే ఆఫ్స్ బెర్త్ ఖాయమైంది.

# ఆత్మవిశ్వాసంతో సన్‌రైజర్స్

**నేడు ఉప్పల్‌లో పంజాబ్‌తో చివరి పోరు**

**హైదరాబాద్ స్పోర్ట్స్, ప్రజానావ:** ఐపీఎల్ సీజన్ 17లో ఇప్పటికే ప్లేఆఫ్ బెర్త్‌ను సొంతం చేసుకున్న సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆదివారం ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో పంజాబ్ కింగ్స్‌తో జరిగే పోరుకు సమరోత్సాహంతో సిద్ధమైంది. ఈ మ్యాచ్‌లో రానున్న నాకౌట్ పోరుకు ఆత్మవిశ్వాసంతో సిద్ధం కావాలనే పట్టుదలతో హైదరాబాద్ ఉంది. గుజరాత్ జెయింట్స్‌తో జరిగిన కిందటి మ్యాచ్ వర్షం వల్ల ఒక్క బంతి కూడా పడకుండానే రద్దయ్యింది. ఇక ఆదివారం పంజాబ్‌తో జరిగే మ్యాచ్‌కు కూడా వర్షం ప్రమాదం పొంచి ఉంది. శనివారం సాయంత్రం హైదరాబాద్‌లో భారీ వర్షం కురిసింది. మ్యాచ్ జరిగే జోరు కూడా వర్షం పడే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ఈ మ్యాచ్ జరుగుతుందా లేదా అనేది సందేహంగా మారింది. అయితే మ్యాచ్ జరిగితే మాత్రం విజయం సాధించాలనే లక్ష్యంతో హైదరాబాద్ ఉంది. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో జట్టు సమతూకంగా కనిపిస్తోంది. ఒంటిచేత్తో మ్యాచ్ ఫలితాన్ని తారుమారు చేసే ఆటగాళ్లకు జట్టులో కొదవలేదు. ఓపెనర్లు అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్‌లు అద్భుత ఫామ్‌లో ఉన్నారు. హైదరాబాద్‌ను నాకౌట్‌కు చేర్చడంలో వీరి పాత్ర చాలా కీలకమని చెప్పాలి. పంజాబ్‌తో పోరులో కూడా చెలరేగాలనే పట్టుదలతో ఉన్నారు. ఇద్దరిలో ఏ ఒక్కరూ నిలదొక్కుకున్నా ప్రత్యర్థి జట్టు బౌలర్లకు కష్టాలు ఖాయం. ఇక హెన్రిచ్ క్లాసెన్, నితీష్ రెడ్డి, ఐడెన్ మార్‌క్రమ్, సమద్, షాబాజ్ తదితరులతో హైదరాబాద్ బ్యాటింగ్ చాలా బలంగా ఉంది. క్లాసెన్ ఈ సీజన్‌లో అత్యంత నిలకడైన బ్యాటింగ్‌ను కనబరుస్తున్నాడు. పలు మ్యాచుల్లో జట్టును ఒంటిచేత్తో గెలిపించాడు. పంజాబ్‌తో పోరులో కూడా సత్తా చాటేందుకు సిద్ధమయ్యాడు. నితీష్ రెడ్డి, మార్‌క్రమ్, సమద్‌లు కూడా చెలరేగేందుకు సిద్ధంగా ఉన్నారు. బౌలింగ్‌లో కూడా హైదరాబాద్ సమతూకంగా కనిపిస్తోంది. భువనేశ్వర్ కుమార్ నిలకడగా బౌలింగ్ చేస్తున్నాడు. ఈసారి కూడా జట్టు అతనిపై భారీ ఆశలు



పెట్టుకుంది. కమిన్స్, ఉనద్కట్, నటరాజన్, షాబాజ్‌లతో బౌలింగ్ బలంగా ఉంది. మరోవైపు పంజాబ్ కూడా ఈ మ్యాచ్‌లో ఎలాగైన గెలవాలని భావిస్తోంది. రాజస్థాన్‌తో జరిగిన కిందటి మ్యాచ్‌లో గెలవడంతో పంజాబ్ ఆత్మవిశ్వాసం మరింత పెరిగింది. సన్‌రైజర్స్‌పై గెలిచి టోర్నీని ముగించాలని భావిస్తోంది. ప్రభ్‌సిమ్రాన్ సింగ్, బెయిర్‌స్టో, రొసొ, శశాంక్ సింగ్, అశుతోష్, కెప్టెన్ సామ్ కరన్, జితేష్ శర్మ తదితరులతో పంజాబ్ బలంగా ఉంది. అర్ష్‌దీప్, హర్‌ప్రీత్ బ్రార్, హర్షల్, రాహుల్ చాహర్ వంటి మ్యాచ్ విన్నర్ బౌలర్లు కూడా జట్టులో ఉన్నారు. దీంతో ఈ మ్యాచ్‌లో హైదరాబాద్‌కు గట్టి పోటీ ఎదురైనా ఆశ్చర్యం లేదు.

# నేడు రాజస్థాన్‌తో కోల్‌కతా ఢీ

**గౌహతి:** ఐపీఎల్‌లో ఇప్పటికే నాకౌట్‌కు అర్హత సాధించిన రాజస్థాన్ రాయల్స్, కోల్‌కతా నైట్‌రైడర్స్ ఆదివారం జరిగే చివరి మ్యాచ్‌ను రిహార్సల్‌గా ఉపయోగించుకోవాలని భావిస్తున్నాయి. ఇరు జట్ల మధ్య గౌహతి వేదికగా మ్యాచ్ జరుగనుంది. కోల్‌కతా ప్రస్తుతం పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో కొనసాగుతోంది. ఈ మ్యాచ్‌లో ఓడినా కోల్‌కతా అగ్రస్థానానికి ఢోకా ఉండదు. ఈ మ్యాచ్‌లో రాజస్థాన్ గెలిచినా రెండో స్థానంతోనే సరిపెట్టుకోక తప్పదు. ఆరంభంలో వరుస విజయాలతో అదరగొట్టిన రాజస్థాన్ ఆ తర్వాత పేలవమైన ప్రదర్శన నిరాశ పరిచింది. చివరగా ఆడిన నాలుగు మ్యాచుల్లోనూ వరుస ఓటములను చవిచూసింది. కనీసం చివరి మ్యాచ్‌లోనైనా గెలిచి పరాజయాలకు ఫుల్‌స్టాప్ పెట్టాలని భావిస్తోంది. కానీ చిరస్మరణీయ ఆటతో ఈ సీజన్‌లో పెను సంచలనం సృష్టిస్తున్న కోల్‌కతాను ఓడించాలంటే రాజస్థాన్ సర్వం



ఒడ్డి పోరాడక తప్పదు. ఈ మ్యాచ్‌లోనూ గెలిచి నాకౌట్ పోరుకు మరింత ఆత్మవిశ్వాసంతో సిద్ధం కావాలనే పట్టుదలతో ఉంది.

Printed, Published and Owned by Adula Thirupathi, Printed at Ramani Web Offset Printers, H.No 8-82/11/1, Auto Nagar, Bommakal Road, Village, mdl & Dist : Karimnagar 505001,Telangana State, Published from 2-5-23, Mudhiraj street, Vemulawada Town, mandal, Siricilla Dist, (Karimnagar Dist) 505302,Telangana State. **Editor: Adula Thirupathi.** Email: prajanaava@gmail.com. Phone No: 99484 33277. TELTEL02116